సంపుటి: 1 | సంచిక: 128 | పేజీలు: 4 | వెల: 2/- www.yaadharthavaadhi.in బుధవారం, 07 డిసెంబర్ 2022
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

11న ఉదయం 11 గంటలకు..

హైదరాబాద్‌లోని తన ఇంట్లో విచారణకు సిద్ధంగా ఉండాలని కవితకి సీబీఐ మెయిల్

న్యూఢిల్లీ,డిసెంబర్ 6 (యదార్థవాది) ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కవితను ఈ నెల 11గంటలకు ఆమె నివాసంలోనే విచారిస్తామని సిబిఐ తెలియచేసింది. కవిత రాసిన లేఖకు అనుగుణంగా సీబీఐ అధికారులు ఆమెకు సమాధానం ఇచ్చారు. ఈనెల 11న ఆదివారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్ లోని కవిత నివాసంలో విచారించనున్నట్లు వెల్లడించారు. దీంతో 11న కవిత అందుబాటులో ఉండాలని ఈ మెయిల్ లో సమాచారం అందించారు. విచారణ కోసం ఈ నెల 11, 12, 14, 15వ తేదీల్లో తన నివాసంలో అందుబాటులో ఉంటానని.. అందులో అనువైన రోజున తనతో సమావేశం కావచ్చని సీబీఐకి కవిత లేఖ రాసింది. ఈ నేపథ్యంలో లిక్కర్ స్కాం కేసులో విచారణ కోసం టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో ఈ నెల 11న సమావేశం కావడానికి సీబీఐ అంగీకరించింది. లిక్కర్ స్కామ్‌లో ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా, మరి కొందరిపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో తన పేరు ఎక్కడా లేదని, మంగళవారం విచారణకు రావడం వీలుకాదని సీబీఐకి కవిత లేఖ రాశారు.

సోమవారం ప్రగతి భవన్‌లో కేసీఆర్‌తో ఆమె భేటీ తర్వాత ఢిల్లీ సీబీఐ డీఐజీ రాఘవేంద్ర వస్తాకు లెటర్ పంపారు. ఈ కేసులో కంప్లెంట్ కాపీ, ఎఫ్ఐఆర్ ఇవ్వాలన్న తన విజ్ఞప్తికి సీబీఐ నుంచి ఈ మెయిల్ అందిందని కవిత తెలిపారు. సీబీఐ వెబ్‌సైట్‌లో

మిగతా 2లో..

నేటి నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

- సజావుగా సబ జరిగేలా సహకరించాలన్న ప్రభుత్వం
- అఖిలపక్ష భేటీలో పాల్గొన్న మంత్రులు, విపక్ష నేతలు

న్యూఢిల్లీ డిసెంబర్ (యదార్థవాది) పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 7వ తేదీ బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. వివిధ అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ఇప్పటికే అన్ని పార్టీలో తమ వ్యూహాలను ఖరారు చేసుకున్నాయి. అలాగే సమస్యలు ఏవైనా చర్చిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలో కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలో

మిగతా 2లో..

మంత్రి హరీష్ రావు గోబెల్స్ ప్రచారం

- కే అంటే కొట్టి..సీ అంటే చంపే..ఆర్ అంటే రాజ్యాంగం
- బతుకమ్మ ఆడుతూనే లిక్కర్ స్కామ్ చేసిన కవిత
- మండిపడ్డ వైటిపి అధ్యక్షురాలు షర్మిల

హైదరాబాద్,డిసెంబర్6 (యదార్థవాది) తెలంగాణలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలు కావడం లేదని వైటిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ రాజ్యాంగం అమలవుతోందని

మిగతా 2లో..

కేటీఆర్ డ్రగ్స్‌కు బానిస

రక్త నమూనాలు ఇస్తే నిరూపిస్తాను: బండి సంజయ్

మంత్రి కేటీఆర్‌కు సవాల్

హైదరాబాద్, బెంగళూరు డ్రగ్స్ కేసులను రిఓపెన్ చేయాలి

అవినీతిలో కేసీఆర్‌కు తగ్గ కూతురుగా కవిత

కేసీఆర్ కుటుంబంపై సంజయ్ ఫైర్

నిర్మల్ డిసెంబర్ 6 (యదార్థవాది) మంత్రి కేటీఆర్ డ్రగ్స్‌కు బానిస అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపించారు. బ్లడ్ శాంపిల్స్ ఇస్తే నిరూపిస్తానని, నమూనాలు ఇచ్చే దమ్ము కేటీఆర్ కు ఉందా అంటూ సవాల్ విసిరారు. హైదరాబాద్, బెంగళూరు డ్రగ్స్ కేసులను రీఓపెన్ చేయాలని డిమాండ్ చేశారు. నిర్మల్ జిల్లా దిమ్మదుర్తిలో నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతి సభలో బండి సంజయ్ పాల్గొన్నారు. జీ20 సమావేశానికి ముఖ్యమంత్రి కేసీఆర్ వెళ్లకపోవడం సిగ్గుచేటన్నారు. లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కవితను కాపాడేందుకు సీఎం కేసీఆర్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని బండి సంజయ్ ఆరోపించారు. అవినీతిలో తండ్రికి తగ్గ కూతురుగా కవిత గుర్తింపు పొందారంటూ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో విధ్వంసం సృష్టించేందుకు కేసీఆర్ ప్లాన్ చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కల్వకుంట్ల రాజ్యాంగాన్ని తీసుకురావాలని చూస్తున్నారని మండిపడ్డారు. ప్రధాని నరేంద్రమోడీ అంబేద్కర్ స్ఫూర్తితో దేశాన్ని శక్తివంతంగా మారుస్తున్నారని బండి సంజయ్ అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే వారం రోజుల పాటు అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే తాను ఎంపీ అయ్యానని చెప్పారు. మోడీ ప్రధాని అయ్యాకే పేదోళ్లకు న్యాయం జరుగుతోందని, 12 మంది ఎస్సీ ఎంపీలను కేంద్రమంత్రులు చేసిన ఘనత మోడీకే దక్కుతుందన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్నే మారుస్తానవడం కేసీఆర్ మూర్ఖత్వానికి నిదర్శనమన్నారు.

తెలుగు రాష్ట్రాల్లో ఒకేసారి ఐటీ దాడులు

- విజయవాడలో వైసీపీ నేతలు దేవినేని అవినాష్, వంశీ ఇళ్లల్లో సోదాలు
- హైదరాబాద్లో వంశీరామ్ బిల్డర్స్‌లోనూ తనిఖీలు

విజయవాడ/హైదరాబాద్,డిసెంబర్6 (యదార్థవాది) తెలుగు రాష్ట్రాల్లో ఒకేసారి ఐటీ దాడులు నిర్వహించడం కలకలం రేపుతోంది. మంగళవారం తెల్లవారు జాము నుంచే రెండు రాష్ట్రాల్లో

మిగతా 2లో..

హయత్ నగర్ వరకు మెట్రోట్రైన్

నాగోల్ నుంచి ఎల్‌బీనగర్ మార్గాన్ని రెండో ఫేజ్‌లో కలిపే ప్రయత్నం

మూసీపై 14 కొత్త బ్రిడ్జిల నిర్మాణం

ఎల్బీనగర్‌లో పలు కార్యక్రమాలకు మంత్రి కెటిఆర్ ప్రారంభం

హైదరాబాద్,డిసెంబర్6 (యదార్థవాది) హైదరాబాద్ నగరం శరవేగంగా విస్తరిస్తోందని మంత్రి కేటీఆర్ అన్నారు. ముందు అభివృద్ధి తర్వాతే రాజకీయం అని ఆయన చెప్పారు. అయ్యప్ప కాలనీలోకి ఇకపై వరద నీరు రాదని అన్నారు. ఎల్బీనగర్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను కేటీఆర్ ప్రారంభించారు. హైదరాబాద్ చుట్టూ ఉండే మున్సిపాలిటీల్లో రూ.220 కోట్లతో అభివృద్ధి పనులను చేస్తున్నామని ఆయన తెలిపారు. ప్రతి ఏడాది సుమారు 28 రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో ప్రజలు హైదరాబాద్‌కు వచ్చి నివాసం ఉంటున్నారని మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజల అవసరాలకు తగ్గట్టుగా అభివృద్ధి పనులు జరిపిస్తామని తెలిపారు. రూ.985 కోట్లతో నాలాల పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఇక మూసీనది పై 14 కొత్త బ్రిడ్జిలను త్వరలో కట్టబోతున్నామని కేటీఆర్ అన్నారు. రూ.84 లక్షలతో జంతువుల కోసం పెట్ ఆడిటోరియంను ఏర్పాటు చేశామన్నారు. రాబోయే రోజుల్లో ఆటోనగర్‌లో స్లవర్ గార్డెన్‌ను ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి కేటీఆర్ తెలిపారు. ఇప్పుడు హైదరాబాద్‌లో ఏ మూలకు పోయినా పచ్చదనం కనిపిస్తోందని మంత్రి కేటీఆర్ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.16 కోట్లతో ముక్తిఘాట్

మిగతా 2లో..

కేసీఆర్ ఫామ్‌హౌస్‌ను కొంటాం: రాణీ రుద్రమ

- భూ నిర్వాసితుల నష్ట పరిహారంపై మంత్రి హరీష్ రావుకు కౌంటర్
- రాష్ట్రంలో 19 వేల మంది రైతుకూలీలు ఆత్మహత్య చేసుకున్నారు

హైదరాబాద్ డిసెంబర్ 6 (యదార్థవాది) భూ నిర్వాసితుల నష్ట పరిహారంపై మంత్రి హరీష్ రావుకు బీజేపీ అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి కౌంటర్ ఇచ్చారు. పరిహారం ఇవ్వడంలో అన్యాయం చేయడమే గాకుండా అడిగిన వారిపై కేసులు పెట్టి హింసించిన ఘనత మీది కాదా అని ప్రశ్నించారు. మీరు అంతగా ఎక్కువ పరిహారం ఇచ్చామని భావిస్తే రూ.15 లక్షలకు ఎకరం

మిగతా 2లో..

హైదరాబాద్‌లో భారీ సెక్స్ రాకెట్

వివిధ రాష్ట్రాల నుంచి రప్పించి దందా

1419 మంది అమ్మాయిలు ఉన్నట్లు అనుమానం

ముఠా నాయకుడు అర్నావ్ సహా 17 మంది అరెస్టు

డ్రగ్స్ స్వాధీనం చేసుకున్న పోలీసులు

మీడియాకు వివరాలు వెల్లడించిన సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర

హైదరాబాద్,డిసెంబర్6 (యదార్థవాది) అంతర్జాతీయ సెక్స్ రాకెట్ ముఠా గుట్టును సైబరాబాద్ పోలీసులు రట్టు చేశారు. 17 మందిని సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ముఠా ఆగడాల నుంచి 1419 మంది బాధితులకు విముక్తి కల్పించారు. 39 కేసుల్లో 17 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఇందులో కీలకంగా ఉన్న ముఠా నాయకుడు అర్నావ్‌ను అరెస్ట్ చేశారు. ఎపి, తెలంగాణ, కర్నాటక, ఢిల్లీ, ముంబయితో పాటు బంగ్లాదేశ్, నేపాల్, థాయ్‌లాండ్, రష్యా దేశాలకు చెందిన బాధితులకు విముక్తి

మిగతా 2లో..

కల్వకుంట్ల కవిత పేరును ఈడీ పేర్కొన్న తర్వాత మూడు నుంచి వరుసగా సోమవారం వరకు మూడు రోజులు ప్రగతి భవన్‌లో కవిత సీఎం కేసీఆర్‌తో సమావేశయ్యారు. వీరి భేటీలో న్యాయనిపుణులు పాల్గొన్నారు. లీగల్ ఎక్స్‌పర్ట్‌లు, కేసీఆర్ సూచనతోనే మంగళవారం కాకుండా మరో తేదీన విచారణకు రావాలని సీబీఐకి లేఖ రాశారు.

వాయుగుండంగా మారనున్న అల్పపీడనం

మొదటిపేజీ తరువాయి..
కదులుతూ ఎల్లుండికి తుఫానుగా మారే అవకాశముందని వెల్లడిరచింది. దక్షిణ కోస్తాంధ్ర, ఉత్తర తమిళనాడు తీరా దగ్గర తుఫాను ప్రభావం ఉంటుందని శాఖాధికారులు తెలిపారు.దీని వల్ల దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో మోస్తరు వర్ష సూచన ఉందన్నారు. ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో ఈనెల 8 నుంచి 10 వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్‌లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వెల్లడిరచింది. ఈనెల 10 వరకు జాలరులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించింది.

మంత్రి హరీష్ రావు గోబెల్స్ ప్రచారం

మొదటిపేజీ తరువాయి..
మండిపడ్డారు. కే అంటే కొట్టి..సీ అంటే చంపే..ఆర్ అంటే రాజ్యాంగం అని చురకలంటించారు. ఎస్సీలకు అన్యాయం జరుగుతోందని ఆమె ఆరోపించారు. ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టుకు అంబేద్కర్ పెడితే కేసీఆర్ తీసేశారని చెప్పారు. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పిన కేసీఆర్ మాట తప్పారన్నారు. పదిశాతం మందికి కూడా దళితబంధు పథకం ఇవ్వలేదన్నారు.రాజ్యాంగం మార్చాలని సీఎం కేసీఆర్ అంబేద్కర్‌ను అవమానించారన్నారు. రాజ్యాంగం ఎందుకు మార్చాలో కేసీఆర్ ప్రజలకు సమాధానం చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. తెలంగాణలో ప్రజాస్వామ్యం లేదని షర్మిల అన్నారు. కేసీఆర్ నియంతలా వ్యవహరి స్తున్నారని చెప్పారు. ఈ నియంత పాలన పోయి, ప్రజల ప్రభుత్వం రావాలని ఆమె ఆకాంక్షించారు. ప్రజల కోసం కొట్లాడే ప్రజలు ఉండొద్దు అని కేసీఆర్ రాజ్యాంగంలో ఉందన్నారు. ప్రజల కోసం నిలబడే వాళ్ళని నల్లిని నలిపినట్టు నలిపేయాలని కేసీఆర్ రాజ్యాంగంలో ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలను అవమాన పర్చాలి పెట్రోల్ బాంబులతో దాడి చేయాలని కేసీఆర్ రాజ్యాంగంలో రాసి ఉందని ఆరోపించారు. పోలీసులను తమ సొంత పార్టీ మనుషుల్లాగా వాడుకోవాలని కేసీఆర్ రాజ్యాంగంలో రాసి ఉందన్నారు. ప్రజల కోసం సచ్చిపోవడానికి వెనుకాడని నాయకులు తెలంగాణలో రావాలన్నారు. మంత్రి హరీష్ రావు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని షర్మిల ఆరోపించారు. ఆయనవి బోగస్ మాటలని కొట్టిపారేశారు. ఉద్యమ సమయంలో శ్రీకాంతచారి అగ్గిపెట్టె తెచ్చుకుని తనను తాను అగ్నికి ఆహుతి చేసుకుని తెలంగాణ కోసం అమరుడయ్యారని గుర్తు చేశారు. కానీ మంత్రి హరీష్ రావు అగ్గిపెట్టె మర్చిపోయి, మంత్రి అయ్యారని చెప్పారు. ఈ విషయంపై సోషల్ మీడియాలో ట్రోల్ అవుతోందన్నారు. రాజశేఖర్ రెడ్డి తెలంగాణ ప్రజల కోసమే ఉచిత విద్యుత్ పథకంపై సంతకం పెట్టారని చెప్పారు. కవితమ్మ అమాయకంగా బతుకమ్మ ఆడుతూనే లిక్కర్ స్కాంకు తెరలేపిందని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబం డ్రామాలు ఆడుతోందని మండిపడ్డారు. కల్వకుంట్ల కుటుంబానికి ఆస్కార్ ఇవ్వాలని ఎద్దేవా చేశారు. తన అరెస్ట్ పట్ల సానుభూతి వ్యక్తం చేసిన ప్రధాని మోడీకి ఆమె ధన్యవాదాలు తెలిపారు.

నేటినుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

మొదటిపేజీ తరువాయి..
అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. పార్లమెంటు సమావేశాలకు సహకరించాల్సిందిగా అన్ని పార్టీలను కేంద్ర ప్రభుత్వం కోరింది. ఈ సమావేశంలో టీఆర్ఎస్ తరపున పార్లమెంటరీ పార్టీ నేత కే.కేశవరావు, జేడీఎస్ నుంచి ఎంపీ దొవెగౌడ హాజరయ్యారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున మార్గాని భరత్, తెలుగుదేశం పార్టీ తరపున గల్లా జయదేవ్, కనకమేడల రవీంద్ర కుమార్ హాజరయ్యారు. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, మరో కేంద్రమంత్రి పియూష్ గోయల్ పాల్గొన్నారు. ప్రధానమంత్రి హాజరు కావాల్సి ఉండగా ఎందుకనో రాలేక పోయారు. ఇదిలా ఉండగా.. పార్లమెంటు సమావేశాల నేపథ్యంలో ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్కర్ మంగళవారం సాయంత్రం బిజినెస్ అడ్వైజరీ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి అన్ని పార్టీల రాజ్యసభ ఫ్లోర్ లీడర్లు హాజరయ్యారు. లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ఆధ్వర్యంలో జరిగే బిజినెస్ అడ్వైజరీ మీటింగ్‌లో అన్ని పార్టీల ప్రతినిధులు పాల్గొననున్నారు. శీతాకాల సమావేశాల్లో భాగంగా ఉభయ సభల్లో చర్చించాల్సిన అంశాలు, కీలక బిల్లులకు సమయం కేటాయింపు వంటి కీలక అంశాలపై బిజినెస్ అడ్వైజరీ మీటింగ్‌లో నిర్ణయం తీసుకోనున్నారు. మరోవైపు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు బుధవారం ప్రారంభమై డిసెంబర్ 29 వరకు కొనసాగ నున్నాయి. 23 రోజుల సెషన్‌లో 17 రోజులు సభ సమావేశం కానుంది. శీతాకాల సమావేశాలు పార్లమెంటు పాత భవనంలో జరగనున్నాయి. ఇది 17వ లోక్‌సభకు 10వ సెషన్ కాగా, రాజ్యసభకు ఇది 258వ సెషన్.ఈ సమావేశాల్లో అత్యధికంగా శాసనసభ పనులు జరగాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. దీంతో పాటు ప్రజాప్రయోజనాలకు సంబంధించిన అనేక అంశాలపై అర్థవంతమైన చర్చకు కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ, సమావేశాలు సజావుగా సాగేందుకు ప్రభుత్వం ప్రతిపక్షాల సహకారం కోరుకుంటున్నదని, ఈ సమావేశాల నిర్వహణలో ప్రతిపక్షాలు కూడా సానుకూల పాత్ర పోషిస్తాయని ఆశిస్తున్నట్లు చెప్పుకొచ్చారు.

హయత్‌నగర్ వరకు మెట్రో ట్రైన్

మొదటిపేజీ తరువాయి..
నిర్మించామని తెలిపారు. రూ. 985 కోట్లతో నాలాల ఆధునీకరణ పనులు చేపట్టామన్నారు. ఫిర్జాదీగూడ దగ్గర రూ.52 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం చేశామని అన్నారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో 14 బ్రిడ్జిలు కట్టనున్నట్లు మంత్రి కేటీఆర్ వెల్లడిరచారు. తెలంగాణలో మళ్లీ వచ్చేది తెలంగాణ ప్రభుత్వమేనని, ముఖ్యమంత్రి అయ్యేది కేసీఆరేనని మంత్రి కేటీఆర్ అన్నారు. నాగోల్ ఎల్‌బీ నగర్ వరకు మెట్రో పూర్తయ్యింది. నాగోల్ నుంచి ఎల్‌బీనగర్ మధ్య ఐదు కిలోమీటర్ల మార్గాన్ని రెండో ఫేజ్‌లో కలిపే ప్రయత్నం చేస్తాం. రేపే చేస్తామని చేయలేదని అంటారు. అందుకే ముందుగానే చెబుతున్నా నాకు తెలుసు, మీకు తెలుసు. మళ్లీ ముఖ్యమంత్రి అయ్యేది సీఎం కేసీఆరే వచ్చేది టీఆర్ఎస్ ప్రభుత్వమే. వచ్చే ఎన్నికల తర్వాత ఎల్‌బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు మెట్రోను విస్తరిస్తాం. ఆ దిశగా ప్రజారవాణాను విస్తరించే ప్రయత్నం చేస్తాం. టిమ్స్ ఆసుపత్రి గడ్డి అన్నారంలో రాబోతుంది అన్నారు.

తెలుగు రాష్ట్రాల్లో ఒకేసారి ఐటీ దాడులు

మొదటిపేజీ తరువాయి..
ఆదాయపు పన్ను శాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ రోడ్ నెం.45లో వంశీరామ్ బిల్డర్స్ చైర్మన్ సుబ్బారెడ్డి బావమరిది, డైరెక్టర్ జనార్ధన్‌రెడ్డి ఇంట్లో ఉదయం నుంచే సోదాలు చేస్తున్నారు. వంశీరామ్ బిల్డర్స్ కార్యాలయం, ఇళ్లల్లో ఏకకాలంలో అధికారులు తనిఖీలు చేస్తున్నారు. మొత్తం రెండు రాష్ట్రాల్లో కలిపి 36 చోట్ల ఐటీ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా వెళ్లిన ఐటీ అధికారులు విజయవాడలో వైసీపీ నేతలు దేవినేని అవినాష్, గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఇళ్లల్లో ఐటీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. వంశీరామ్ బిల్డర్స్‌పై తనిఖీల్లో భాగంగానే వైసీపీ నేతల ఇళ్లల్లోనూ సోదాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో వైసీపీ నేత దేవినేని అవినాష్‌కు చెందిన స్థలం డెవలప్‌మెంట్ కోసం వంశీరామ్ బిల్డర్స్ తీసుకుంది. ఒప్పందంలో భాగంగా జరిగిన లావాదేవీలపై ఐటీ అధికారులు ఆరా తీస్తున్నట్టుగా సమాచారం అందుతోంది. గత నెలలో హైదరాబాద్‌లోని మంత్రి మల్లారెడ్డి ఇళ్లతో పాటు ఆయన కుటుంబసభ్యులు, బంధువులు, సన్నిహితుల ఇళ్లల్లో రెండు రోజుల పాటు ఐటీ సోదాలు నిర్వహించింది. ఈ సోదాల్లో భారీ మొత్తంలో నగదు, బంగారం సీజ్ చేసింది. విచారణకు రావాల్సిందిగా మల్లారెడ్డితో పాటు ఆయన కుటుంబ సభ్యులకు నోటీసులు జారీ చేసింది. తాజాగా ఆదాయపు పన్నుశాఖ అధికారులు కూడా తెల్లవారుజాము నుంచి సోదాలు నిర్వహించడం ఆసక్తి రేపుతోంది. కొన్ని రోజులుగా ఢల్లీ లిక్కర్ స్కామ్‌లో సీబీఐ, ఈడీ అధికారులు దాడులు నిర్వహించిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో హైదరాబాద్ తో పాటు పలు జిల్లాల్లో మరోసారి ఐటీ శాఖ దాడులు నిర్వహిస్తోంది. ప్రముఖ వ్యాపారవేత్తల ఇళ్లలో తనిఖీలు చేస్తోంది. జూబ్లీహిల్స్‌లోని వంశీరామ్ బిల్డర్ సుబ్బారెడ్డితో పాటు ఆయన బావమరిది కాంట్రాక్టర్ జనార్ధన్ రెడ్డి ఇంట్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. మొత్తం 15 చోట్ల ఐటీ అధికారుల తనిఖీలు చేస్తున్నట్లు తెలుస్తోంది.మంత్రి మల్లారెడ్డి ఇళ్లతో పాటు ఆయన కుటుంబసభ్యులు, బంధువులు, సన్నిహితుల ఇళ్లల్లో రెండు రోజుల పాటు ఐటీ సోదాలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో భారీ మొత్తంలో నగదు, బంగారం సీజ్ చేసింది. విచారణకు రావాల్సిందిగా మల్లారెడ్డితో పాటు ఆయన కుటుంబసభ్యులకు నోటీసులు పంపింది. అంతకు ముందు మంత్రి గంగుల కమలాకర్, టీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ గాయత్రి రవి ఇళ్లలో కూడా ఐటీ, ఈడీ సోదాలు జరిగాయి. విజయవాడలో వైసిపి నేత దేవినేని అవినాష్ ఇంట్లో ఐటి అధికారులు సోదాలు చేపట్టారు. మంగళవారం ఉదయం 6 గంటల 30 నిముషాల నుండి గుణదలలోని దేవినేని అవినాష్ నివాసంలో ఐటి అధికారులు తనిఖీలు చేపట్టారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లో ఓ భూమి వ్యవహారానికి సంబంధించి ఐటీ అధికారులు ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. మరోవైపు హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని స్థిరాస్తి వ్యాపారి ట్లోనూ ఐటీ అధికారులు సోదాలు కొనసాగుతున్నాయి. వంశీరామ్ బిల్డర్స్ యజమాని ఇల్లు, కార్యాలయంలో తనిఖీలు చేశారు. హైదరాబాద్, విజయవాడతో పాటు నెల్లూరులోనూ ఆ సంస్థకు చెందిన సీఈవో, డైరెక్టర్లు, పెట్టుబడిదారుల కార్యాలయాలు, ఇళ్లలో తనిఖీలు కొనసాగుతున్నాయి. ఈ తనిఖీల్లో 20కిపైగా బృందాలు పాల్గొంటున్నాయి.

కేసీఆర్ ఫామ్‌హౌస్‌ను కొంటాం: రాణీ రుద్రమ

మొదటిపేజీ తరువాయి..
చొప్పున కేసీఆర్ ఫాంహౌజ్ మొత్తం కొంటాం అమ్ముతారా అని ప్రశ్నించారు. తెలంగాణలో దౌర్భాగ్య పాలన నడుస్తోందన్నారు. ఇందుకు పరిహారం చెల్లింపులే అని అన్నారు. రాష్ట్రంలో 19 వేల మంది రైతుకూలీలు ఆత్మహత్య చేసుకున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుగా లేదన్నారు. కామారెడ్డిలో రైతు ఆంజనేయులు ఆత్మహత్య బాధాకరమన్న రాణి రుద్రమ..జులైలో పంటనష్టం జరిగితే ఇప్పటికీ పరిహారం అందలేదన్నారు. నేషనల్ క్రైమ్ బ్యూరో లెక్కల ప్రకారం రాష్ట్రంలో 5900లకు పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. వీటికి హరీష్ రావు సమాధానం చెప్పాలన్నారు.సెక్స్‌రాకెట్‌లో...1419 మంది అమ్మాయిలు★వివిధ రాష్ట్రాలు, దేశాల నుంచి రప్పించి దందా★పనిలో పనిగా మాదకద్రావ్యాల సరఫరా★17 మందిని అరెస్టు చేసిన సైబరాబాద్ పోలీసులు ★ముఠా నాయకుడు అర్నావ్ అరెస్ట్..డ్రగ్స్ స్వాధీనం★వివరాలు వెల్లడిరచిన సైబరాబాద్ సిపి స్టీఫెన్ రవీంద్రహైదరాబాద్,డిసెంబర్6(నిఘా న్యూస్) అంతర్జాతీయ సెక్స్ రాకెట్ ముఠాగుట్టును సైబరాబాద్ పోలీసులు రట్టు చేశారు. 17 మందిని సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ముఠా ఆగడాల నుంచి 1419 మంది బాధితులకు విముక్తి కల్పించారు. 39 కేసుల్లో 17 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఇందులో కీలకంగా ఉన్న ముఠా నాయకుడు అర్నావ్‌ను అరెస్ట్ చేశారు. ఎపి, తెలంగాణ, కర్నాటక, ఢల్లీ, ముంబయితో పాటు బంగ్లాదేశ్, నేపాల్, థాయ్‌లాండ్, రష్యా దేశాలకు చెందిన బాధితులకు విముక్తి కల్పించారు. ఈ ముఠా పలు వెబ్‌సైట్లలో ఎస్కార్ట్ పేరుతో వ్యభిచారం నిర్వహిస్తుంది. ఈ ముఠా ఉపాధి పేరుతో తీసుకొచ్చి వ్యభిచారం చేయిస్తుంది. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ భారీ సెక్స్ రాకెట్‌ను ఛేదించిందని సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. 17 మందితో కూడిన సెక్స్ రాకెట్ ముఠాను అరెస్ట్ చేశామన్నారు. 15 సిటీల నుండి యువతులను రప్పించి సెక్స్ రాకెట్స్ నడుపుతున్నారని వెల్లడిరచారు. వెబ్ సైట్, వాట్సాప్ గ్రూప్స్, కాల్ సెంటర్లు, యాడ్స్ ద్వారా కస్టమర్లను ఆకర్షించి.. అమ్మాయిలను పంపిస్తున్నారని చెప్పారు. 39 కేసుల్లో నిందితుల ప్రమేయం ఉన్నట్లు తమ విచారణలో తేలిందన్నారు. 1419 మంది అమ్మాయిలు వ్యభిచార ముఠాలో చిక్కుకున్నట్లు గుర్తించామన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన అమ్మాయిలతో పాటు విదేశీ మహిళలతో సెక్స్ రాకెట్స్ నడుపుతున్నారని సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర వెల్లడిరచారు. సెక్స్ రాకెట్స్ తో పాటు డ్రగ్స్ కూడా సరఫరా చేస్తూ కస్టమర్లకు ఎర వేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే సైబరాబాద్‌లో ఐదు కేసులు నమోదు చేసి, విచారిస్తున్నామన్నారు. సరఫరాదారులు, బ్రోకర్లు ద్వారా బాధిత మహిళలను కస్టమర్లు దగ్గరకు పంపుతున్నారని చెప్పారు. విమానాల్లో కూడా అమ్మాయిలను ఇతర రాష్ట్రాల కస్టమర్ల దగ్గరకు పంపుతున్నట్లు తమ విచారణలో వెల్లడైందన్నారు. వ్యభిచారం ద్వారా వచ్చిన డబ్బులో 30శాతం బాధిత యువతులకు, 35శాతం యాడ్స్, వెబ్ సైట్స్‌కు మిగతా 35 శాతం నిర్వాహకులు తీసుకుంటారని సీపీ స్టీఫెన్ రవీంద్ర వెల్లడిరచారు. ఆర్నావ్ అనే వ్యక్తి కీలక నిందితుడని చెప్పారు. 915 మంది అమ్మాయిలను ముంబై, కోల్ కత్తా నుండి తీసుకొచ్చాడని చెప్పారు. 2019 నుండి సమీర్ అనే వ్యక్తి 850 మంది అమ్మాయిలను సరఫరా చేశాడని తెలిపారు. ఏపీలోని అనంతపురం, తెలంగాణలోని కరీంనగర్ నుండి సెక్స్ రాకెట్ నడుపుతున్నారని చెప్పారు. సైబరాబాద్, రాచకొండ, హైదరాబాద్ లో ఆర్నావ్ డ్రగ్స్, వ్యభిచార దందా నిర్వహిస్తున్నాడని వెల్లడిరచారు. 950 మంది అమ్మాయిలతో హైదరాబాద్ లో సెక్స్ రాకెట్ నడుపుతున్నాడని తెలిపారు. సోమాజిగూడలో కీలక నిందితుడు ఆర్నావ్ ను అరెస్ట్ చేశామని సీపీ స్టీఫెన్ రవీంద్ర వెల్లడిరచారు. ఆర్నావ్ ఉంటున్న ఇంట్లోనే డ్రగ్స్ ను సీజ్ చేశామన్నారు. సెక్స్ రాకెట్ ముఠా సభ్యులు వివిధ గ్రూపులుగా విడిపోయి దందా చేస్తున్నారని తెలిపారు. ఈ వ్యవహారంలో కొన్ని హోటల్స్ లో పని చేసే వాళ్ల కూడా ప్రమేయం ఉందని, వారిని కూడా అరెస్ట్ చేశామన్నారు. ఉద్యోగాలు లేని అమ్మాయిలను, పేదరికంలో ఉన్న యువతులను జాబ్స్ పేరుతో వ్యభిచారం చేయిస్తున్నారని తమ విచారణలో వెల్లడైందని చెప్పారు. నిందితులపై పీడీ యాక్ట్ నమోదు చేశామన్నారు.

హైదరాబాద్‌లో భారీ సెక్స్ రాకెట్

మొదటిపేజీ తరువాయి..
కల్పించారు. ఈ ముఠా పలు వెబ్‌సైట్లలో ఎస్కార్ట్ పేరుతో వ్యభిచారం నిర్వహిస్తుంది. ఈ ముఠా ఉపాధి పేరుతో తీసుకొచ్చి వ్యభిచారం చేయిస్తుంది. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ భారీ సెక్స్ రాకెట్‌ను ఛేదించిందని సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. 17 మందితో కూడిన సెక్స్ రాకెట్ ముఠాను అరెస్ట్ చేశామన్నారు. 15 సిటీల నుండి యువతులను రప్పించి సెక్స్ రాకెట్స్ నడుపుతున్నారని వెల్లడిరచారు. వెబ్ సైట్, వాట్సాప్ గ్రూప్స్, కాల్ సెంటర్లు, యాడ్స్ ద్వారా కస్టమర్లను ఆకర్షించి.. అమ్మాయిలను పంపిస్తున్నారని చెప్పారు. 39 కేసుల్లో నిందితుల ప్రమేయం ఉన్నట్లు తమ విచారణలో తేలిందన్నారు. 1419 మంది అమ్మాయిలు వ్యభిచార ముఠాలో చిక్కుకున్నట్లు గుర్తించామన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన అమ్మాయిలతో పాటు విదేశీ మహిళలతో సెక్స్ రాకెట్స్ నడుపుతున్నారని సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర వెల్లడిరచారు. సెక్స్ రాకెట్స్ తో పాటు డ్రగ్స్ కూడా సరఫరా చేస్తూ కస్టమర్లకు ఎర వేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే సైబరాబాద్‌లో ఐదు కేసులు నమోదు చేసి, విచారిస్తున్నామన్నారు. సరఫరాదారులు, బ్రోకర్లు ద్వారా బాధిత మహిళలను కస్టమర్లు దగ్గరకు పంపుతున్నారని చెప్పారు. విమానాల్లో కూడా అమ్మాయిలను ఇతర రాష్ట్రాల కస్టమర్ల దగ్గరకు పంపుతున్నట్లు తమ విచారణలో వెల్లడైందన్నారు. వ్యభిచారం ద్వారా వచ్చిన డబ్బులో 30శాతం బాధిత యువతులకు, 35శాతం యాడ్స్, వెబ్ సైట్స్‌కు మిగతా 35 శాతం నిర్వాహకులు తీసుకుంటారని సీపీ స్టీఫెన్ రవీంద్ర వెల్లడిరచారు. ఆర్నావ్ అనే వ్యక్తి కీలక నిందితుడని చెప్పారు. 915 మంది అమ్మాయిలను ముంబై, కోల్ కత్తా నుండి తీసుకొచ్చాడని చెప్పారు. 2019 నుండి సమీర్ అనే వ్యక్తి 850 మంది అమ్మాయిలను సరఫరా చేశాడని తెలిపారు. ఏపీలోని అనంతపురం, తెలంగాణలోని కరీంనగర్ నుండి సెక్స్ రాకెట్ నడుపుతున్నారని చెప్పారు. సైబరాబాద్, రాచకొండ, హైదరాబాద్ లో ఆర్నావ్ డ్రగ్స్, వ్యభిచార దందా నిర్వహిస్తున్నాడని వెల్లడిరచారు. 950 మంది అమ్మాయిలతో హైదరాబాద్ లో సెక్స్ రాకెట్ నడుపుతున్నాడని తెలిపారు. సోమాజిగూడలో కీలక నిందితుడు ఆర్నావ్ ను అరెస్ట్ చేశామని సీపీ స్టీఫెన్ రవీంద్ర వెల్లడిరచారు. ఆర్నావ్ ఉంటున్న ఇంట్లోనే డ్రగ్స్ ను సీజ్ చేశామన్నారు. సెక్స్ రాకెట్ ముఠా సభ్యులు వివిధ గ్రూపులుగా విడిపోయి దందా చేస్తున్నారని తెలిపారు. ఈ వ్యవహారంలో కొన్ని హోటల్స్ లో పని చేసే వాళ్ల కూడా ప్రమేయం ఉందని, వారిని కూడా అరెస్ట్ చేశామన్నారు. ఉద్యోగాలు లేని అమ్మాయిలను, పేదరికంలో ఉన్న యువతులను జాబ్స్ పేరుతో వ్యభిచారం చేయిస్తున్నారని తమ విచారణలో వెల్లడైందని చెప్పారు. నిందితులపై పీడీ యాక్ట్ నమోదు చేశామన్నారు.

డెంటల్ విద్యార్థినిని హతమార్చిన ప్రేమోన్మాది

అరెస్ట్ చేసి కేసు నమోదు

గుంటూరు,డిసెంబర్6 (యదార్థవాది) ప్రేమోన్మాదిగా మారిన ఐటి ఉద్యోగి డెంటల్ విద్యార్థినిని దారుణంగా హత్య చేశాడు. ప్రేమిస్తున్నానంటూ వెంటపడి తిరస్కరించడంతో దారుణంగా హమార్చాడు. సోమవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... హైదరాబాద్ మణికొండ ప్రాంతంలో ఐటి రంగంలో పని చేస్తోన్న జ్ఞానేశ్వర్ విజయవాడలోని గన్నవరం పిన్నమనేని డెంటల్ కళాశాలలో చదువుతున్న తపస్విని ప్రేమిస్తున్నానంటూ వేధించేవాడు. ఆమె విజయవాడ పోలీసు లకు ఇటీవల ఫిర్యాదు చేసింది. గుంటూరు జిల్లా పెదకాకాని మండలం తక్కెళ్లపాడులోని తన స్నేహితురాలి గదికి ఆమె సోమవారం వెళ్లినట్లు తెలుసుకుని, అక్కడికి వెళ్లి సర్జికల్ బ్లేడ్‌తో దాడి చేశారు. స్థానికులు వచ్చి జ్ఞానేశ్వర్‌ను పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఆస్పత్రికి తరలించేలోపే మార్గమధ్యంలో తపస్విని మృతి చెందింది.

రెడ్యాను పరామర్శించిన నాయకులు

డోర్నకల్ డిసెంబర్ 6, (యదార్థవాది) నిత్యం ప్రజల మధ్య ఉంటూ సేవ చేస్తున్న శాసనసభ్యులు డిఎస్ రెడ్యా నాయక్ మోకాలి నొప్పులతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న ఎమ్మెల్యేను మంగళవారం హైదరాబాదులోని గాయత్రి హిల్స్ నివాసంలో కలిసి పరామర్శించిన మండలంలోని వెన్నారం గ్రామ సర్పంచ్ బోయినపల్లి వెంకన్న పాలకవర్గం టిఆర్ఎస్ నాయకులు, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నున్న వెంకటరమణ, సొసైటీ డైరెక్టర్ కాడెం బిక్షం, నల్ల మాస శీను, ఉప సర్పంచ్ కవిత మల్సూర్, బోయినపల్లి బిక్షం, బోయినపల్లి మల్లయ్య, కాంపాటి మదర్, నారాటి గంగయ్య, నారాటి సతీష్, వార్డు నెంబర్ సైదులు, ఉపేందర్, కొమ్ము ప్రసాద్, రిటైర్డు ఉపాధ్యాయులు రాములు, వీరన్న కిషన్,, బిచ్చా బానోత్ వీరన్న గునుగంటి రామ్మూర్తి, కొప్పుల వీరన్న ఎమ్మెల్యేను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు, అభివృద్ధి ప్రదాత నిత్యం ప్రజల మధ్య ఉంటూ సేవ చేసే ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ త్వరగా కోలుకోవాలని యాదగిరి లక్ష్మీ .నరసింహా స్వామిని వేడుకున్న గన్నారం గ్రామ ప్రజా ప్రతినిధులు టిఆర్ఎస్ నాయకులు.

మణుగూరు, డిసెంబర్ 6 (యదార్థవాది) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావుకి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘన సన్మానం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రెడ్డి సంఘం నాయకులు రేగాను మర్యాదపూర్వకంగా కలిసి రెడ్డి సంఘం కళ్యాణ మండపానికి నిధులు కేటాయించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి ఘనంగా శాలువాలతో భారీ గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం పెద్దలు ముక్కు నరసారెడ్డి, ముల్లంగి శివారెడ్డి, నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, రామిడి రామిరెడ్డి, వెంకట్ రెడ్డి,సానికొమ్ము వెంకటేశ్వర్ల రెడ్డి, ఆలేటి అశోక్ రెడ్డి, గాయం అవినాష్ రెడ్డి, సాము శ్రీనివాస్ రెడ్డి, గుర్రం వెంకటరెడ్డి,యు. తిరుపతి రెడ్డి, కీసర దేవేందర్ రెడ్డి, సరెడ్డి రాఘవరెడ్డి, గణేష్ రెడ్డి, శ్యామల రామిరెడ్డి,ఆర్.వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

గుర్తు తెలియని వ్యక్తికి వాహనం ఢీ

నారాయణపేట, డిసెంబర్ 6 (యదార్థవాది) నారాయణపేట జిల్లా మాగనూర్ మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం విద్యుత్ సబ్బేషన్ సమీపంలో రోడ్డుపై గుర్తు తెలియని వ్యక్తి కి గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో తలకు బలమైన గాయాలు అయ్యాయి. మాగనూర్ పోలీసులు మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. ఫోటోలో కనబడే వ్యక్తి ఆచూకీ తెలిసినవారు మాగనూరు ఎస్సై లేక మక్తల్ సిఐకు సంప్రదించగలరని మాగనూరు పోలీసులు కోరుతున్నారు

నిజాయితీకి నిలువెత్తు రూపం డా. బి.ఆర్. అంబేద్కర్

సిద్దిపేట, డిసెంబర్ 6 (యదార్థవాది) : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మంగళవారం సిద్దిపేటలో పేర్యాల దేవేందర్ రావు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితం భావితరాలకు ఆదర్శం అన్నారు. మంత్రి పదవి తృణప్రాయంగా వదులుకున్న నిలువెత్తు నిజాయితీ పరుడు. పోరాటం అంటే ముందుండే పోరాట యోధుడు సమానత్వమే మానవత్వం మనుగడకు సోపానం గా స్ఫూర్తి ప్రధానదాత డాక్టర్ అంబేద్కర్ నిలిచిపోయారని కొనియాడారు.

మిత్ర సొసైటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

చిలకలూరిపేట, డిసెంబర్ 6 (యదార్థవాది) మిత్ర సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణంలోని శారదా హైస్కూల్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి 66వ వర్ధంతి ఘన నివాళి అర్పించారు ఈ కార్యక్రమంలో మిత్ర సర్వీస్ సొసైటీ అధ్యక్షులు కొండ్రముట్ల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి దేవరకొండ నాగేశ్వరావు, కోశాధికారి గుంజి బాలసుబ్రమణ్యం, తన్నీరు వీరాంజనేయులు, కొరివి రంగయ్య, బీసీ నాయకులు మాదాసు పృథ్వీరాజ్ సాయి, బీసీ నాయకులు ఆలా శివ గోపి, చొప్ప యతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఘట్కేసర్ లో అంబేద్కర్ వర్ధంతి

ఘట్కేసర్, డిసెంబర్ 6 (యదార్థవాది) : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ ముల్లి పాపని తో కలిసి రాష్ట్ర స్థానిక సంస్థల గౌరవ అధ్యక్షులు ఘట్కేసర్ మండల్ ఏనుగు సుదర్శన్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంలో ఆరు లక్షల ఓటర్లు ఉండగా లక్ష మంది దళితులు ఉన్నారని కానీ వందమందికే దళిత బంధు ఇచ్చి ఇంకా 99900 మందికి ఇవ్వాల్సిందని అన్నారు, తెలంగాణ రాష్ట్రలో దళిత ముఖ్యమంత్రిని చేస్తానని, భూమిలేని వారికి మూడు ఎకరాల భూమి ఇస్తానని చెప్పి ఏ ఒక్కటి నెరవేర్చకపోగా దళిత మంత్రులను దళితులను అవమానిస్తున్నారని ఈ టిఆర్ఎస్ ప్రభుత్వం బీసీ,ఎస్సీ, ఎస్టి,ఓట్ బ్యాంక్ రాజకీయంని వాడుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మేకల దాస్,అరుణ్ కుమార్,మాజీ సర్పంచ్ సర్పింగరావు, నాయకులు రామోజీ, రమేష్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాస్టాడ్, డిసెంబర్ 6 (యదార్థవాది) : తెలంగాణా ప్రయోజనాలకు సంబంధించి కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న అన్ని అంశాల పైన పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో సమగ్ర చర్చ జరిపి, తెలంగాణాకు న్యాయం చేయాలని టీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం నుంచి జరగనున్న శీతాకాల సమావేశాలను పురస్కరించుకొని మంగళవారం న్యూఢిల్లీలో స్పీకర్ ఓం బిర్లా నేతృత్వంలో ఏర్పాటు చేసిన అఖిల పక్ష సమావేశంలో ఎంపీ నామ టీఆర్ ఎస్ లోక్ సభా పక్ష హోదాలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ నామ మాట్లాడుతూ తెలంగాణాకు సంబంధించి ఎంతో కాలంగా కేంద్రం వద్ద పెండింగ్ లో ఉన్న అన్ని విభజన అంశాలను త్వరితగతిన పరిష్కరించేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు. విభజన చట్టంలో ఇచ్చిన హామీల్లో ఇంతవరకు ఏ ఒక్కటి అమలు చేయలేదని పేర్కొన్నారు. పైగా తెలంగాణా ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా కేంద్రం వ్యవహరిస్తుండడం పట్ల మండి పడ్డారు.తెలంగాణా ఆర్థిక మూలాలు దెబ్బతినే విధంగా ఉద్దేశపూర్వకంగా కేంద్రం వ్యవహరించడం పట్ల నామ ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రం ఏర్పడి 8 ఏండ్లయినా ఏ ఒక్క విభజన హామీ అమలు చేయక పోవడం పట్ల నామ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

మోర్తాడ్, డిసెంబర్ 6 (యదార్థవాది) : భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పూలమాలతో బిఆర్ అంబేద్కర్ కి నివాళులు అర్పించడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు కోరం ప్రకాష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మన దేశానికి రాజ్యాంగ రచించడంలో కీలకపాత్ర పోషించినటువంటి మహనీయులు నేటి యువతరం వారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదివి దేశానికి ఆదర్శవంతంగా తయారవ్వాలని వారిని ఒక గ్రామానికి ఒక పట్టణానికి ఒక సామాజిక వర్గానికి పరిమితం చేయకుండా ప్రపంచానికి ఆదర్శ మహనీయులుగా చూడాలని వారు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు కోరం ప్రకాష్ ఎంపీటీసీ వడ్డేం ప్రశాంత్, కిషన్ మోర్చా అధ్యక్షులు జైడి గంగారెడ్డి, సీనియర్ నాయకులు కర్నె లక్ష్మీనరసయ్య, యువ మోర్చా నాయకులు శశి కుమార్, రాజేశ్వర్, రవీందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు సుడిగుండంలో గాంధీనగర్

మణుగూరు, డిసెంబర్ 6 (యదార్థవాది) మణుగూరు మున్సిపాలిటీలోని గాంధీ నగర్ , కాళికామాత ఏరియాలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల మురికి నీరు నిల్వ ఉండి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాకాలంలో సింగరేణి %రూజ% నుంచి వచ్చే వర్షం నీరు ఇళ్ళల్లోకి అనేక ఇబ్బందులు పడుతున్నారని స్థానిక ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. గాంధీ నగర్ చివరి వీధిలో నల్లా కనెక్షన్ లేక గ్రామస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నామని సామాజిక కార్యకర్త కర్నె రవికి, మాజీ జడ్పీటీసీ పాల్వంచ దుర్గకు తెలిపారు. మణుగూరు మున్సిపాలిటీ సమస్యపై గలమెత్తిన సామాజిక కార్యకర్త కర్నె రవి, మాజీ జడ్పిటిసి పాల్వంచ దుర్గ ఆరు రోజు పాదయాత్ర కొనసాగించారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ నగర్, కాళీమాత ఏరియా రహదారిపై సైడ్ డ్రైనేజీ లేక, నల్లా కనెక్షన్ కోసం రోడ్లు ఇష్టం వచ్చినట్లు సిసి రోడ్లను తవ్వి తిరిగి రోడ్డు ఏర్పాటు చేయకపోవడంతో రాత్రిపూట ప్రయాణం చేయాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు తెలియజేశారు. మణుగూరు మున్సిపాలిటీ అవడం వల్ల మాకు ఉపాధి హామీ పథకం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. గాంధీ నగర్, కాళీమాత ఏరియా సింగరేణి బ్లాస్టింగ్ వల్ల ఇల్లు పగుళ్ళు వస్తున్నాయని పాత ఇండ్లు కూలీపోతున్నాయని సింగరేణి సంస్థ ప్రభావితం గ్రామాలు అవడం వల్ల పొమ్మన లేకుండా పొగ పెడుతున్నారని ప్రజలు అంటున్నారు. ఈ గ్రామంలో సైడ్ డ్రైనేజీ వ్యవస్థ లేవని మొదటి, రెండు , మూడు, నాలుగు, పట్టణ ప్రగతి పథకం వల్ల గాంధీ నగర్ కాళీమాత ఏరియాలో అభివృద్ధి పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేశారని, అభివృద్ధి అనేది శూన్యం అని ప్రజలు అంటున్నారు. మున్సిపాలిటీ ప్రజలు మణుగూరు మున్సిపాలిటీనీ మణుగూరు గ్రామ పంచాయతీగా మార్చాలని, ఉపాధి హామీ పథకం కావాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పాల్వంచ దుర్గా, శంకర్, కోయ్యడ.సాంబశివరావు, కారం సీతరాములు, నవీన్, ఈసం నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

జనసేనలో చేరిన వైయస్సార్సీపి నేతలు

కోరుకొండ, డిసెంబర్ 6 (యదార్థవాది) రాజానగరం నియోజకవర్గం, సీతారాంపురం గ్రామంలో వైయస్సార్సీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు 200 మంది జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు, ఆయన రాజకీయ విలువలు, రాజానగరం నియోజకవర్గ జనసేన నాయకులు శ్రీ బత్తుల బలరామకృష్ణ సమర్థవంతమైన నాయకత్వం, ఆయన నిర్విరామంగా చేస్తున్న పలు సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై, గ్రామంలో వైఎస్ఆర్సిపి కి చెందిన బలమైన రాజకీయ నేపథ్యం ఉన్న అడబాల రామ బాల సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు వారి భార్య రమావతి, కుమారుడు అడబాల వీర వెంకట సత్యనారాయణ (బాబి), వైసీపీ నాయకులు అడబాల రాజు, అడబాల నారాయణరావు, పంచాయతీ మెంబర్ బత్తిన బాలాజీ, వైసిపి నాయకులు కందూరు రాజు, సేనాపతి రవి, సింగులూరి మణికంఠ, టిడిపి నేత కూరాకుల తాతయ్య, వైసిపి నాయకులు అడబాల లోవరాజు, అడబాల సత్తిబాబు, జుత్తుక శ్రీను కొమ్మన దొరబాబు, వల్లూరి వీరయ్య ఇందుగుమిల్లి సుధీర్, అమరశెట్టి దుర్గారావు, నూనె లచ్చన్న, ఈ నాయకుల అనుచరులు, ఇతర నాయకులు, కార్యకర్తలు వైసీపీ పార్టీకి రాజీనామా చేసి, జనసేన పార్టీలో జాయిన్ అయ్యారు.. వారందరికీ బత్తుల బలరామకృష్ణ, శ్రీమతి వెంకటలక్ష్మి దంపతులు జనసేన కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భాన్ని ఉద్దేశించి బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రం పూర్తిగా క్లిష్ట పరిస్థితుల్లో ఉందని, అభివృద్ధి లేక అప్పులు మాయంగా మారి ప్రతుకుదెరువు కోసం పక్క రాష్ట్రాలకు, పక్కదేశాలకు వెళ్లిపోయే పరిస్థితి దాపురించిందని.ఈ దుర్భర పరిస్థితి అధిగమించాలంటే నీతి నిజాయితీపరుడైన పవన్ కళ్యాణ్గాకి ఒక అవకాశం ఇవ్వాలని అన్నారు. అలానే తాను వ్యక్తిగతంగా పదవుల కోసమో, డబ్బు కోసమో, రాజకీయాల్లోకి రాలేదని పూర్తిగా ప్రజాసేవ చేయడానికి వచ్చానని తన జీవితం స్థానికుడిగా ఈ రాజానగరం నియోజకవర్గ ప్రజలకు అంకితమని, ఎవరికి ఏ కష్టం వచ్చినా, ఏ ఆపద వచ్చినా తనను పిలవాలని.. దానికి తాను ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉంటానని చెబుతూ జనసేన పార్టీలో అన్ని కులాలకు, అన్ని మతాలకు సమప్రధాన్యత ఉంటుందని పార్టీలో చేరే వారికి తగు రీతిలో సరైన గౌరవం కల్పించి,పవన్ కళ్యాణ్ గారి ఆశయం కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. నా సేన కోసం నా వంతు కమిటీ కోఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి పవన్ కళ్యాణ్ ఆశయం కోసం అందరూ సమిష్టిగా క్షేత్రస్థాయిలో కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.

ఈనెల 14న కొత్తగూడెంలో జరిగే..

ఏఐకేఎంఎస్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయండి

కమ్మర్పల్లి, డిసెంబర్ 6 (యదార్థవాది) అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ డిసెంబర్ 14న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరుగుతున్న సమావేశాలను రైతులు వ్యవసాయ కార్మికులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ సురేష్ పిలుపునిచ్చారు. మంగళవారం రోజున కమ్మర్పల్లి మండల కేంద్రంలో పార్టీ ఆఫిస్ జనరల్ కౌన్సిల్ పోస్టర్స్ మరియు కరపత్రాల ఆవిష్కరణ సందర్భంగా మాట్లాడుతూదేశంలో స్వాతంత్ర అనంతరం పాలకులు చేపట్టిన విధానాలు మరియు 75 సంవత్సరాలుగా దేశములో జరిగిన జరుగుతున్న ఆర్థిక సామాజిక రాజకీయ పరిణామాలు పరిస్థితులపై సమగ్రంగా చర్చించి అందుకు తగిన ప్రణాళిక నిర్మాణం రూపొందించి కర్తవ్యాలను ఈ సమావేశాల్లో చేపడుతారని అన్నారు.అట్లాగే గత నాలుగు సంవత్సరాలుగా సంఘం చేపట్టిన రైతు కూలీ ఉద్యమాన్ని సమీక్షించుకొని భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకోవలసిన అవసరం ఉందని అన్నారు.దేశంలో రాష్ట్రంలో అనేక మార్పుల వల్ల రైతులు వ్యవసాయ కార్మికులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సందర్భంగా ఈ జనరల్ కౌన్సిల్ చాలా ప్రాధాన్యత సంతరించుకుందని గుర్తు చేశారు.గత 44 సంవత్సరాల రైతు కూలీ సంఘం ఏర్పాటు నుండి నేటి వరకు రైతు కూలీ విజయాలను చేపట్టిన అంశాలను మరోసారి స్ఫూర్తిదాయకంగా తీసుకొని సంఘం ముందుకెళుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రాష్ట్రంలో అనేక రైతు కూలీ ఉద్యమాలు చేపట్టి విజయాలు సాధించిన సంఘం ఏఐకేఎంఎస్ అని గుర్తు చేశారు. భూమి కోసం కూలి రేట్ల కోసం పంటల గిట్టుబాట్లు ధర కోసం, రుణాల మాఫీ మార్కెట్ సమస్యలపై పోరాడిన చరిత్ర ఈ సంఘానికి ఉందని గుర్తు చేశారు. అంతేగాక సాగునీటి సౌకర్యం పోలవరం ప్రాజెక్టు ఇతర నిర్వాసితుల సమస్యలపై ఇళ్ల స్థలాల కోసం పలు గ్రామీణ సమస్యలపై ఆదివాసీల సమస్యలపై ముఖ్యంగా పోడు భూముల సాగు చేసుకునే జీవించే హక్కు కోసం అడవి అధికారుల దాడులు దౌర్జన్యాలు ఆపాలని అనేక పోరాటాలు చేసి అక్రమ కేసులు బనాయించిన అలుపెరుగకుండా వీరోచత ఉద్యమం చేసిన చరిత్ర ఈ సంఘానికి ఉందని అన్నారు. గత సంవత్సరం ఢిల్లీలో జరిగిన లక్షలాదిమంది రైతులు మూడు రైతు వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలని మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన గొప్ప చారిత్రాత్మక రైతు ఉద్యమంలో ఏఐకేఎంఎస్ ముందు బాగాన ఉండి నడిచిందని అన్నారుఇంతటి చరిత్ర కలిగిన సంఘం జనరల్ కౌన్సిల్ ని పెద్ద ఎత్తున ప్రజానికం, రైతులు వ్యవసాయ కార్మికులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు జి కిషన్, వి.బాలయ్య మండల నాయకులు టి.బాలకృష్ణ నాయకులు భూమన్న, గంగారం దితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించిన రుద్రూర్ తహసిల్దార్

రుద్రూర్, డిసెంబర్ 6 (యదార్థవాది) : రుద్రూర్ మండలంలోని చిక్కడపల్లి గ్రామంలో గడప గడపకు చేపట్టిన ఓటరు నమోదు ప్రక్రియను మంగళవారం రుద్రూర్ తహసిల్దార్ ముజీబ్ పరిశీలించారు. అనంతరం సిబ్బందికి తగుసూచనలు తెలియజేశారు. 2023 జనవరి 1వ తేది వరకు 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలన్నారు. అంతే కాకుండా ఓటరు జాబితా నుండి తప్పిపోయిన వారిని గడప గడపకి బూత్ స్థాయి అధికారులు పరిశీలించి ఓటరు నమోదు చేయాలనీ సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చింతల నరేంధర్, తెరాస మండల సోషల్ మీడియా కన్వీనర్ లాల్ మొహమ్మద్, జెల్ల సాయిలు,కర్రోళ్ల రాజయ్య, బూత్ స్థాయి అదికారి అశోక్, పిట్ల వీరేశం, నర్సింలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కు ఎంపికైన చతురస్ర పాఠశాల

నిజామాబాద్, డిసెంబర్ 6 (యదార్థవాది) : జిల్లా కేంద్రంలో నిజామాబాదు జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో అద్భుత ప్రదర్శన ఇచ్చి రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ కు ఎంపికైన చతురస్ర పాఠశాల. పాఠశాల ప్రిన్సిపల్ గిరి మాట్లాడుతూ ప్రాజెక్ట్ ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు కుమారి సహస్ర మరియు కుమారి వైష్ణవి,గైడ్ టీచర్ శ్రావ్య ప్రాజెక్ట్, సేవ్ ది ఎర్త్ అండర్ ఎన్విరాన్మెంటల్ కన్సర్న్లకు అభినందనలు తెలిపారు.

డబుల్ బెడ్ రూమ్ లకు దరఖాస్తులకు ఆహ్వానం: తాసిల్దార్

మోర్తాడ్, డిసెంబర్ 6 (యదార్థవాది) నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్‌మండల కేంద్రంలో బుధవారము7/12/2022 నుండి శుక్రవారం9/12/2022 వరకు మోర్తాడ్ గ్రామంలో రెండు పడకల గదులకు సంబంధించి కొత్త దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఇట్టి దరఖాస్తులను మోర్తాడ్ గ్రామపంచాయతీ నందు అర్హులైన వారు రెండు పడకల నివాస గృహముల కొరకు దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు నందు ఆధార్ కార్డు రేషన్ కార్డు తదితరు డాక్యుమెంట్లు జతచేసి గ్రామ పంచాయతీ కార్యాలయం నందు సమర్పించగలరని మోర్తాడ్ తాసిల్దార్ తెలిపారు.

ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రి నీ తనిఖీ చేసిన ఆరోగ్యశాఖ

మంత్రి హరీష్ రావు

ఆర్మూర్, డిసెంబర్ 6 (యదార్థవాది) రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు మంగళవారం ఆర్మూర్ ఏరియా ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆసుపత్రి నిర్వహణ, పారిశుద్ధ్యం వంటి పనుల గురించి ఆరా తీశారు. చికిత్స పొందుతున్న పేషెంట్లను, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలతో మంత్రి మాట్లాడి ఆసుపత్రిలో అందిస్తున్న డైట్ ప్లాన్ గురించి అడిగి తెలుసుకున్నారు. మూడు పూటలా భోజనం అందిస్తున్నారా? లేదా? అనే విషయాలను వాకబు చేశారు. రోగులకు తగినటువంటి పోషకాహారం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఆసుపత్రిలో ఫార్మసీ లాబ్ సౌకర్యాలు గురించి తెలుసుకున్న మంత్రి హై ఎండ్ అల్ట్రా సౌండ్ మెషిన్ ఉన్నప్పటికీ టిఫా(టార్గెటెడ్ ఇమేజింగ్ ఫర్ ఫ్యూటల్ ఎనామిలీస్) స్కానింగ్ మెషిన్ అందుబాటులో లేదని చెప్పగా వెంటనే టిఫా స్కాన్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కిడ్నీ సంబంధిత పేషెంట్లు డయాలసిస్ సౌకర్యం లేనందువలన నిజామాబాద్‌కి వెళ్లాల్సి వస్తుందని ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకుని వచ్చారు.

అల్వాల్, డిసెంబర్ 6 (యుదార్థవాది) : దళితుల టీవిశాలలో వెలుగు నింపిన వేగుచుక్క డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ అన్నారు. భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతిని మంగళవారం మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ లో ఘనంగా నిర్వహించారు. అఖిల భారత అంబేద్కర్ సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప నాయకుడు భారతదేశ రాజ్యాంగం రచించిన మేధావి అంబేద్కర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంపల రాజు, శ్రీరాములు, శంకర్, పరమేష్, సురేష్, రామకృష్ణ, బాల్ రాజ్, చందర్, శేఖర్, సురేందర్, దర్శన్, శ్రీశైలం, క్రవమ్ కుమార్, కొండయ్య, నాగేశ్వర్ రావు, రాపర్తి చందర్ శేఖర్, రాజు సర్పమారెడ్డి, వెంకట్, శ్రీనివాస్, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి

సికింద్రాబాద్, డిసెంబర్ 6 (యుదార్థవాది) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయం పార్శిగుట్టలో ఘనంగా నివాళి అర్పించారు ఈ సందర్భంగా దమ్ము మల్లికార్జున్ మాదిగ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తన జీవితాంతం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుబడిన మొదటి వ్యక్తి అని ప్రపంచం లోనే గొప్ప రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించిన ఘనుడు అని వేలి పాలకులు ఆయన స్ఫూర్తితో పరిపాలన చేయాలని కోరారు. అంబేద్కర్ ఆశించిన విధంగా ఎస్సీ ఎస్టీ టీసీ మైనార్టీ వర్గాలకు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా సమానత్వం కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో ముఖ్య అతిథిగా హైదరాబాద్ జిల్లా కన్వీనర్ నలిమెల విజయరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ హైదరాబాద్ జిల్లా కన్వీనర్ ఐపిషెక గజేష్ మాదిగ, సీనియర్ నాయకులు బేకి సత్యనారాయణ మాదిగ వేల్పుల విష్ణు మాదిగ, గజ్జల రాజశేఖర్ మాదిగ, తొట్ట గోపి మాదిగ రామకృష్ణ మాదిగ, పల్లి సర్పంగారావు మాదిగ, ఉప్పలయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

అమీనాబాద్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

అనంతగిరి, డిసెంబర్ 06 (యుదార్థవాది) : మండల పరిధిలోని అమీన బాద్ గ్రామంలో అంబెద్కర్ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం డాబిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా గజ మాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి అయిన అంబెద్కర్ ఆశయాలను అనుసరిస్తూ ఆయన అడుగుజాడల్లో నడవాలని రాజ్యధికార దిశగా ముందుకు నడవాలని కోరారు ఈ కార్యక్రమంలో పీ ఏ సీ యస్ డైరెక్టర్.బోడపూటి సత్యనారాయణ నాగమణి లక్ష్మినారాయణ. శ్రీను అంబయ్య సైదయ్య. తదితరులు పాల్గొన్నారు.

బిల్డింగ్ పైనుంచి కింద పడ్డ వ్యక్తిని పరామర్శించిన అంజి యాదవ్

అనంతగిరి, డిసెంబర్ 06 (యుదార్థవాది) : మండల కేంద్రానికి చెందిన చిన్నం నాగరాజు (40) ఇటీవల తాపీ పనికి వెళ్ళి అక్కడ పనిచేస్తూ టిల్లింగ్ నుంచి కింద పడటంతో, నడుము విరిగి గాయాలు అయ్యాయి. నిరుపేద కుటుంబానికి చెందిన నాగరాజు పనిచేస్తేనే వాళ్ళ కుటుంబం గడిచేది. అయితే గత మూడు నెలలుగా అతడు మంచానికే పరిమితం కావడంతో వారి కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. విషయం తెలుసుకున్న గ్రామంలో బీఎస్ఎస్ మండల నాయకుడు చిన్నం ఇమ్మియ, డాక్టర్.అంజి యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. దాంతో వెంటనే స్పందించి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆ కుటుంబానికి ఆర్థిక సాయం 25000 రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నగరికంటి శ్రీను, సుందర్ రావు, సత్యానందం, ఈదయ్య కతిపామల వెంకన్నతదితరులు పాల్గొన్నారు.

ఆధికారులు సీరియస్‌గా తీసుకొని ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించేలా రెండో విడత కార్యక్రమానికి సూక్ష్మ స్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం వంద వర్కింగ్ డేస్ లలో పూర్తి చేయాలన్నారు. కంటి వెలుగు-2 కార్యక్రమం లో గతం కంటే టీమ్ లు పెంచామని, 1500 టీమ్ లను ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. ముసిసిపల్, పంచాయతీ రాజ్ అధికారులతో చర్చించి వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్పెషల్ దేనుకోవాలని తెలిపారు. ప్రజా ప్రతినిధులను క్రియాశీలక భాగస్వామ్యం చేయాలని, జిల్లాలో మైక్రో ప్లానింగ్ పూర్తి అయిన తర్వాత జిల్లా ఇంఛార్జి మంత్రి, స్థానిక ప్రజాప్రతినిధుల తో జిల్లా వారీగా మీటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఏ రోజు ఎక్కడ క్యాంపు నిర్వహించాలో పకడ్బందీ కార్యాచరణ సిద్ధం చేయాలని పేర్కొన్నారు. తెలంగాణ లో ఈ కార్యక్రమం క్రింద 3 కోట్ల మందిని స్క్రీన్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. ప్రపంచంలోనే అతి పెద్ద కమ్యూనిటీ స్క్రీనింగ్ కంటి వెలుగు జిల్లాలో 5 శాతం ఐఫర్ టీమ్ (అస్సాస్ట్ టీమ్) లు పెట్టుకోవాలన్నారు. 960 మంది వైద్యులను వారం రోజుల్లోగా కొత్తగా నియమకాలు చేస్తున్నట్లు వెల్లడించారు. రెగ్యులర్ వైద్య ఆరోగ్య శాఖ కార్యకలాపాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, మండల, జిల్లా, పురపాలక సంఘం మీటింగ్ లలో కంటి వెలుగు పై చర్చించి ప్రజా ప్రతినిధులకు ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేయాలన్నారు. 200 కోట్లు నిధులను ఈ కార్యక్రమంకు ప్రభుత్వం మంజూరు చేసిందని, దృష్టి లోపంతో బాధపడే వారికి కంటి అద్దాలు పంపిణీ చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారుల ప్రజాప్రతినిధుల సహకారం తీసుకుంటామని, జిల్లాలోని ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించేలా గ్రామ, పట్టణాలలో వార్డుల స్థాయి నుండి సూక్ష్మప్రణాళికలు సిద్ధం చేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు (కలెక్టర్ లోకల్ బాడీస్) ముజామిల్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. కాశీనాథ్, జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలి

కరీంనగర్, డిసెంబర్ 06 (యుదార్థవాది) కరీంనగర్ పట్టణంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ఈనెల 7న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రానున్నారని అధికారులు పకడ్బంది ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర వీసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై మంగళవారం కరీంనగర్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 7న హెలికాప్టర్ ద్వారా జగిత్యాల జిల్లాకు ముఖ్యమంత్రి రానున్నారని, జగిత్యాల జిల్లాలో సమీకృత అధికారుల భవన సముదాయం(కలెక్టరేట్)తో పాటు మెడికల్ కళాశాల, జిల్లా పార్టీ కార్యాలయాలను ప్రారంభించి అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. సాయంత్రం కరీంనగర్ జిల్లాలోని దిగువ మానేరు జలాశయం వద్ద మల్లికార్జున్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేయకుంటారని వెల్లడించారు. 8న ఉదయం కరీంనగర్ జిల్లాలో 12 కోట్లతో అధునాతన వసతులతో నిర్మించిన ఆర్ అండ్ బి అతిథి ("కరీంనగర్ సర్యూట్ రెస్ట్ హౌజ్") గృహాన్ని సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రారంభోత్సవం అనంతరం జిల్లా కేంద్రంలోని వి-కన్వెన్షన్ లో మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ కూతురి వివాహ వేడుకకు హాజరు కానున్నారని తెలిపారు. రోడ్డు మార్గంద్వారా జిల్లాలో తిరగనున్న సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకొని అవసరం ఉన్నచోట రోడ్డు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తిచేయాలని సూచించారు. స్పోర్ట్స్ కళాశాలలో హెలిప్యాడ్‌ను సిద్ధం చేయాలని సూచించారు. ఎక్కడకూడా అవసరం ఉన్న చోట రోడ్డు మరమత్తు పనులను చేపట్టాలని, తీగల గుట్టపల్లి లలో నిరంతరంగా విద్యుత్ సరఫరా ఉండాలని,విద్యుత్, సొసిటేషన్ సమన్వయం లేకుండా చూడాలని తెలిపారు. మొక్కలతో పచ్చగా కళకలలాడేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ కనుమల్ల విజయ, నగర మేయర్ వై. సునీల్ రావు, జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్, సిసి ఐ.సత్యనారాయణ, అదనపు కలెక్టర్లు గరిమా అగర్వాల్, జి.వి. శ్యాంప్రసాద్ లాల్, సుడా చైర్మన్ జి.వి. రామకృష్ణ రావు, ఆర్ అండ్ బి ఈఈ సాంబశివరావు, ఏఈ లు లక్ష్మణ్ రావు, రాజ శేఖర్, మున్సిపల్ కమీషనర్ సేవా ఇస్లావత్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ కు ఘన నివాళులు

మల్కాజిగిరి, డిసెంబర్ 6 (యుదార్థవాది) : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని మంగళవారం మల్కాజిగిరి లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు సునీత రామ్మూరుడన్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ తదితరులు అనంద్ బాగ్, మల్కాజ్‌గిరి, గౌతంనగర్ లలోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజ్యాంగ రచన ద్వారా.. డాక్టర్.బీఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరికి హక్కులు కల్పించారని చెప్పారు. ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాలు వారిని అభివృద్ధి లోకి తీసుకుని రావడానికి అంబేద్కర్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిఆర్ ఎస్ సర్కిల్ అధ్యక్షుడు పిట్ట శ్రీనివాస్, నాయకులు ఉపేందర్, బాబు, సత్యనారాయణ, మోహన్ రెడ్డి, సంతోష్ రాందాస్, ఎస్ ఆర్ ప్రసాద్, సత్యమూర్తి, సక్కయ్య, గజేష్, సిద్దిరాములు,గంగాధర కృష్ణ, రాంచందర్,పిట్ట నాగరాజు, ఉమాపతి,మంద భాస్కర్, కుమార్,కన్నా తదితరులు పాల్గొన్నారు. అనంద్ భాగ్ డివిజన్‌లో.. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఈస్ట్ ఆనంద్ భాగ్ డివిజన్ పరిధిలోని చింతల బస్తీమాలాలి ఏరియాలలో అంబేద్కర్ విగ్రహానికి కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ అధ్యక్షుడు పిట్ట శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, ఉపేందర్, నర్సింగ్ రావు,నీలం సతీష్, గజేష్, ఉమాపతి, వినయ్ కుమార్, రాము, స్వామి, కవిత, వైశాలి,నాగేష్,దుర్గేష్, తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు మన బడి..

పథక పనులు ఆదర్శనంగా నిలపాలి

జిల్లా పాలనాధికారి ప్రశాంత్ జే పాటిల్..

సిద్దిపేట, డిసెంబర్ 6 (యుదార్థవాది) : సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో మంగళవారం సిద్దిపేట నియోజకవర్గలో మన ఊరు మన బడి పథకం కింద కేటాయించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్లు, ఎంఈవో, ఎంపిపిఓ, ఎపిఓ, ఇంజినీరింగ్ విభాగం ఏఈ, డిఈ లు సర్పంచ్, నిర్మాణ ఏజెన్సీలతో పాలనాధికారి ప్రశాంత్ జె.పాటిల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు స్వంత నియోజకవర్గం కావున ఇక్కడ జరుగుతున్న మన ఊరు మన బడి పథకం పనులు ఆదర్శనంగా నిలిపేలా పనుల్లో వేగం పెంచి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మండలాల వారిగా పాఠశాలలు జరుగుతున్న పనుల గూర్చి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ పథకం లో ముఖ్యంగా ఎలక్ట్రిసిటీ, మెజర్ మైనర్ పనులు, తాగునీటి వసతి పనులు దాదాపు పూర్తి కావచ్చాయని ఈఈపీ కింద చేపట్టే పనులు మరుగుదొడ్లు, కిచెన్ షేడ్ త్వరగా పూర్తి చేసి కలరింగ్ వేయడానికి నమోదు చేసుకోవాలి. తర్వాత ప్రహరీ గోడ, ఆదనపు తరగతి గదులు, ప్లైంగ్ హాల్ ఇతరత్రా పనులు పూర్తి చేయాలి. నియోజకవర్గంలో టెండర్ ద్వారా చేసే పనులకు మంచి రెస్పాన్స్ వచ్చిందని అదే ఉత్సాహం తో పనులను కుడా పూర్తి చెయ్యాలి. అసిస్టెంట్ ఇంజనీర్లు ఇప్పటి వరకూ అయిన పనులకు ఎస్టిమేట్ జనరేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్ ఈఈ, డిఈ లకి తెలిపారు. ఎన్‌కంటీఈఎన్, ఈఈఎన్ పనులు మరియు ఇతర పనులు త్వరగా పూర్తి చేసేలా పర్యవేక్షణ చెయ్యాలని ఎంపిడిఓ, ఎపిఓ లకి తెలిపారు. ఎంతఓలు రోజు వారిగా పాఠశాలలు తిరిగి అందరిని సమన్వయ పరచాలన్నారు. ప్రధానోపాధ్యాయులు కాంట్రాక్టర్లతో చెంట పడి పనులు చేయించుకోవాలని, మళ్లీ సమావేశం లోపు పనుల్లో వేగం పెంచి త్వరగా పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, డీఆర్డీఏ పిడి గోపాల్ రావు, ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఈఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంబాల శివలీల జన్మదిన వేడుకలు

గుర్రంపోడ్, డిసెంబర్ 06 (యుదార్థవాది) : సామాజిక కార్యకర్త, సంఘ సేవకురాలు,జనయేత్రి ఫౌండేషన్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షురాలు కంబాల శివలీల జన్మదిన వేడుకలను జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నల్లగొండ లోని శాంతి మహిళా వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శివ లీలను కాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు గాదె నరసింహ మాట్లాడుతూ.. సామాజిక సేవలో ముందుండి ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న శివలీల మరిన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. శాంతి వృద్ధాశ్రమం నిర్వాహకురాలు పిచ్చమ్మ మాట్లాడుతూ.. జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమానికి సహకరించిన శివలీలకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనయేత్రి ఫౌండేషన్ సభ్యులు దాసోజు కృష్ణమాచారి, పరాంకుశం, బూరెల ప్రభాకర్, తోగ సుధీర్‌కుమార్, శంకర్ సిబలి యం జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్యయ్య, బద్ది జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, మతెమ్మ అక్రమ్,సైదులు తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి, డిసెంబర్ 6 (యుదార్థవాది) భారతరాజ్యాంగ నిర్మాత, డాక్టర్ అంబేద్కర్ అని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రచార కార్యదర్శి జిల్లెల రవి యాదవ్ అన్నారు. మంగళవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని అనంద్ బాగ్, వాయుపురి, యాప్రాల్, అల్వాల్‌లలో అంబేద్కర్ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమస్త మానవుల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో, పరస్పర గౌరవంతో కలిసిమెలసి జీవించాలనే ధ్యేయంతో వారి సంక్షేమం కోసం పని చేసిన మహనీయుడు డా.బి.ఆర్.అంబేద్కర్ అని అన్నారు. రాజ్యాంగంలో అర్టికల్ 370రద్దూ తెలంగాణ ఏర్పాటుకు కారణం కూడా అంబేద్కర్ అని, ఆయన ఆశయాలు, విలువలను అనుసరిస్తూ, దళిత, బహుజన, పేద వర్గాల అభ్యున్నతికి పాటుపడటమే ఆ మహనుభావునికి మనమిచ్చే అసలైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో దళిత మోర్చా అసెంబ్లీ కన్వినర్ శివ కుమార్, గణ, ఆర్.కె క్రీను, గున్నల లక్ష్మణ్ గౌడ్, దుండుగల వెంకటేష్, సదానంద్, లింగా రావు, మణి రత్నం, సర్పంచ్ యాదవ్, చందు, భరత్ యాదవ్, సంతోష్ యాదవ్, బాలాజీ, సునీల్ యాదవ్, భాస్కర్, ఆనంద్ గౌడ్, సీలం శ్రీనివాస్, ఈసం రాకేష్, నర్సింహ చారి, పర్వతాలు, కరుణ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

భారతరత్న బిఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం

కరీంనగర్, డిసెంబర్ 06 (యుదార్థవాది) : భారతరత్న బిఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని రాష్ట్ర టీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66 వర్ధంతిని పురస్కరించుకొని కరీంనగర్ పట్టణంలోని కోర్టు చౌరస్తా వద్ద గల బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలంతా ఆర్థికంగా, సామాజికపరంగా సమానత్వం సాధించడమే అంబేద్కర్ లక్ష్యం అని వారి జీవితం అందరికీ ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వై సునీల్ రావు, జిల్లా పరిషత్ చైర్పర్సన్ కనుమల్ల విజయ, మేడి మహేష్, తడకొండ నరసింహ బాబు, లకావత్ రవి, ఎలుక అంజనేయులు, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆలోచన జీవన విధానం అందరికీ స్ఫూర్తిదాయకం

రాజేంద్రనగర్, డిసెంబర్ 06 (యుదార్థవాది) : భోధిసత్వ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో శంషాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రవీణ్ కుమార్ పొగుంటి అధ్యక్షులు రామవల్ల జయసింహా మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన జీవన విధానం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన ఆలోచన విధానాన్ని బహుజన సమాజ్ పార్టీ అధ్వర్యంలో ముందుకు తీసుకెళ్తూ రాజ్యాధికార దిశగా కార్యచరణ కొనసాగిస్తామని తెలియజేశారు. అనంతరం వివిధ కళాశాలలో శ్రీ విజ్ఞాన్ జూనియర్ డిగ్రీ కాలేజ్ పెద్ద గోల్కొండ ప్రాథమికోన్నత పాఠశాల శంషాబాద్ జడ్.పి.హెచ్.ఎస్ నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలుగా ఎంపిక చేసిన విద్యార్థులకు బహుమతులుగా అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకము అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక శంషాబాద్ మండల అధ్యక్షుడు యాదగిరి భాస్కర్ సోషల్ మీడియా ఇన్చార్జ్ శివాజీ సత్యానందం ఎమ్.సాయికుమార్ కాటమోహ్ కావాలి ప్రభాకర్ జగన్ సుమన్ స్వేరో తదితరులు పాల్గొన్నారు.

కాప్రా, డిసెంబర్ 6 (యదార్థవాది) డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ముందుకు సాగాల్సిన అవసరం ఉందని చర్లపల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్పాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని కుషాయిగూడ అరుంధతి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కుషాయిగూడ కూరగాయల మార్కెట్ వద్ద జరిగిన వర్ధంతి వేడుకలలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ ప్రతినిధులు నాయకులతో కలిసి సింగిరెడ్డి ధన్పాల్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ధన్పాల్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పోరాటం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని, సూర్యచంద్రులు ఉన్నంత కాలంఆయన చరిత నిలిచిపోతుం దన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ చర్లపల్లి డివిజన్ అధ్యక్షులు దప్పు గిరిబాబు, కుషాయిగూడ అరుంధతి సంక్షేమ సంఘం ప్రతినిధులు నాలుగు కాళ్ల నరసింహ, నాలుగు కాళ్ల వెంకటేష్ మంద చంద్రమౌళి చిన్నంగి యాదగిరి సింగాటం కృష్ణ, ఎం. లక్ష్మణ్ గోడల పాండు లోకేష్ బ్రహ్మచారి (లడ్డు) చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ ప్రతినిధులు నాయకులు ఎంపల్లి పద్మారెడ్డి, గంప కృష్ణ సార వినోద్ మురిరాజ్, భూపతి వెంకటేష్ గుప్తా, దూస మనోహర్ శ్యామ్ రాకేష్ బుడంపల్లి వెంకటేష్ పడమటి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ కు మంత్రి కొప్పుల ఈశ్వర్ ఘన నివాళి

ధర్మారం, డిసెంబర్ 6 (యదార్థవాది) : డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసిల్‌లో రాష్ట్ర ఎస్సీ,ధివ్యంగుల సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే అణగారిన అట్టడుగు వర్గాలకు న్యాయం జరుగుతుందని,అంతే కాకుండా అంబేద్కర్ రాజ్యాంగంలో ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని మంత్రి గుర్తుచేశారు.భవిష్యత్ తరాలకు కూడా అంబేద్కర్ గుర్తు ఉండే విధంగా దేశంలోనే ఎక్కడ లేని విధంగా మన ముఖ్యమంత్రి కేసీఆర్ హైదరాబాద్ నడిబొడ్డున ట్యాంక్ బండ్ సమీపంలో 125 అడుగుల తన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని మంత్రి కొప్పుల ఈశ్వర్ గుర్తు చేశారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14న అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. నేటి యువత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని మంత్రి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ వెంకటేష్ నేత, జగిత్యాల నియోజక వర్గం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మున్సిపల్ ఛైర్ పర్సన్ బోగ శ్రావణి, పలువురు అంబేద్కర్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించండి

తాండూరు, డిసెంబర్ 6 (యదార్థవాది) : పల్లె పల్లెకు పైలట్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను తెలుసు కోవడానికి రెండవ రోజు మంగళవారం ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి బషీరాబాద్ మండల పరిధిలోని పలు గ్రామాలలో పర్యటించారు. గంగ్వార్ గ్రామ పర్యటనలో బషీరాబాద్ మండల కేంద్రం నుండి గ్రామాలకు తిరిగి వెళు తున్నప్పుడు మండల కేంద్రంలోని ఉర్దూ మాధ్యమం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసీం బేగం, ఉపాధ్యాయులు ఇష్ రత్ హుమేరా సుల్తానా ఆధ్వర్యంలో విద్యార్థులు కలిసి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని పూలమాలతో, శాలువాలతో సన్మానించారు. అనంతరం వారు పాఠశాల సమస్యల గురించి మాట్లాడుతూ తమ ఉర్దూ మాధ్యమం ప్రాథమిక పాఠశాలకు నూతన ప్రహరీ గోడను నిర్మించాలని వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి త్వరలో పాఠశాలకు నూతన ప్రహరీ గోడను నిర్మించడానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. సంబంధిత అధికారులకు నూతన ప్రహరీ గోడకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

వాడవాడల్లో అంబేద్కర్ వర్ధంతి

కోరుకొండ, డిసెంబర్ 6 (యదార్థవాది) : సాంఘిక విప్లవ మూర్తి, వైతాళికుడు ప్రపంచ మేధావి, మును దర్శిని తుంచి మానవ ధర్మశాస్త్ర భారత రాజ్యాంగాన్ని ప్రసాదించి అందర్నీ భిన్నత్వంలో ఏకత్వం చేసిన, హక్కుల దిక్కు నవభారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి మండలంలో వాడవాడలో ఘనంగా నిర్వహించారు. ఆ యొక్క మహనీయుని విగ్రహాలకు పూలమాలతో ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఈయన ఏ ఒక్కరికి సంబంధించిన వ్యక్తికాదు, అందరి వ్యక్తి, అందరివాడు భారతదేశంలో ఉన్న ప్రతి వ్యక్తికి పౌర హక్కు కల్పించిన గొప్ప మానవతావది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. కోరుకొండ మెయిన్ రోడ్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళు లు అర్పించారు.

యూనిట్లను బాగా అభివృద్ధి చేసుకోని,మరికొంతమందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని అన్నారు. అనంతసాగర్ గ్రామంలో దళితబంధు పథకం ద్వారా నారపోగు లక్ష్మీకి మంజూరయిన కార్ ను కలెక్టర్ అందించారు. అంతకుముందు భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని రామకృష్ణాపురం గ్రామ పంచాయితీ కార్యాలయం, ఆనంతసాగర్ గ్రామంలోని డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాల వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ యూనిట్ల పరిశీలన కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఇడి ఇ. శ్రీనివాసరావు, జిల్లా రవాణాధికారి టి.కిషన్ రావు, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జ్యోతి,జిల్లా సహకార అధికారి విజయ కుమారి,జిల్లా పశు సంవర్ధక అధికారి డా. వేణు మనోహర్,జిల్లా వ్యవసాయ అధికారిణి సరిత, ఇఇ పీఆర్ కెవికె. శ్రీనివాస్, చింతకాని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు,తహసీల్దార్ మంగీలాల్, గ్రామ సర్పంచ్‌లు కుటుంబ రావు, మంగతాయమ్మ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలు

నర్సింహులపేట, డిసెంబర్ 6 (యదార్థవాది) : మండలంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్లో మహబూబాబాద్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఎర్ర వెంకటరామ నరసయ్య అధ్యక్షతన ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 66వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. గ్రామాల ప్రజా ప్రతినిధులు ప్రజాసంఘాల నాయకులు విద్యావంతులు అంబేద్కర్ వాదులు అన్ని పార్టీల రాజకీయ నాయకులు కలిసి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సింహులపేట ఏ ఎస్ ఐ వెంకన్న పాల్గొని అంబేద్కర్ 66వ వర్ధంతిని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ దేశంలో ప్రతి ఒక్కరు పేద ధనిక అని తేడా లేకుండా ఆర్థిక సామాజిక సమానత్వం కలిగి అభివృద్ధి చెందాలని నిరంతరము కృషి చేశారు. ఈ దేశంలో మహిళలు సామాజికంగా రాజకీయంగా పదవులు అనుభవిస్తున్నారంటే డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టం ద్వారానే ఫలాలను అనుభవిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రము ఏర్పడ్డది ఆయన రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ మూడు ప్రకారంగానే రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఈ దేశంలో కులం మత వర్గాలు భేదాలు లేకుండా

సమానత్వం కలిగి ఉండాలని ఎన్నో హక్కులు రాజ్యాంగంలో కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గణేష్, పరశురాం, నరేష్, శ్రీనివాస్, భద్రయ్య, మోహన్, జిల్లా టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎండి ఖాజామీయా, వినయ్ యాకన్న,వీరన్న, సాయి కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

యువత క్రియాశీల పాత్ర పోషించాలి

ఆర్.టి.ఐ కమిషనర్ డాక్టర్ శంకర్ నాయక్

గార్ల, డిసెంబర్ 6 (యదార్థవాది) : యువత సామాజిక చైతన్యం కల్పించడంలో క్రియాశీల పాత్ర పోషించాలని ఆర్.టి.ఐ కమిషనర్ డాక్టర్ శంకర్ నాయక్ పేర్కొన్నారు మంగళవారం గార్ల మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ నరసమ్మ అధ్యక్షతన సమాచార హక్కు చట్టం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సమాచార కమిషనర్ డాక్టర్ గుగులోతు శంకర్ నాయక్ పాల్గొన్నారు అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివితే గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి దాకా ఎదగవచ్చని తనను ఉదాహరిస్తూ విద్యార్థులను ఉత్తేజపరిచినారు ఎన్ఎస్ఎస్,ఎన్.సిసి లాంటి కార్యక్రమాలలో పాల్గొనడం వల్ల క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలు వస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రశ్నించే స్థాయిని అలవాటు చేసుకోవాలని సమాచార హక్కును ఎలా వినియోగించుకోవాలో సమాచార హక్కు

చట్టంపై లోని చట్టాలను పూర్తిస్థాయిలో విద్యార్థిని విద్యార్థులకు అర్థమయ్యేలా వివరిస్తూ అవగాహన కల్పించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞాంను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పేర్కొన్నారు. గ్రామీణ నేపథ్యం కలిగిన యువత తల్లిదండ్రులు ఎంతో కష్టపడి విద్యార్థులకు చదువులకు పంపిస్తుంటే విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ ప్రతిరోజు కళాశాలకు వెళ్లి లెక్చరర్స్ బోధించే బోధనలను ద్వారా విజ్ఞానాన్ని సంపాదించుకొని తపనతో పట్టుదలతో సంకల్పం ఏర్పరచుకొని ఉత్తమ విద్యార్థులుగా ఎదగాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం అందరూ చదవాలి అందరూ ఎదగాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు చేపడుతుందని వాటిని సద్వినియోగ పరచుకోవాలని కోరారు. తొలుత అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని అంబేద్కర్ చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాము సిఐ బాలాజీ ఎస్సై వెంకన్న జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ గోవిందరావు డిగ్రీ కాలేజీ సిబ్బంది ఇంటర్ జూనియర్ కాలేజ్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గార్లలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

గార్ల, డిసెంబర్ 6 (యదార్థవాది) : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం గార్ల మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై భానోత్ వెంకన్న పలువురు ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు ప్రజాసంఘాలు గిరిజన సంఘాలు అనుబంధ సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహ వ్యవస్థాపక కమిటీ సభ్యులు వివిధ పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అంబేద్కర్ దేశం సుస్థిరంగా ఉండని సమాజ స్థాపన కోసం, సమానత్వం కోసం ఆయన కృషి ఎనలేనిదని వారు కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను యువకులు ఆచరించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీరా బన్సీలాల్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోత్ వెంకట్ లాల్ తాళ్లపల్లి కృష్ణ గౌడ్ శంషాద్ బేగం సిపిఎం నాయకులు కందునూరి శ్రీనివాస్ అలవాల రామకృష్ణ సంగు నాగరాజు మేదరమెట్ల గిరి గిరిజన సంఘం నాయకులు హరి శాంతి కుమార్ సిపిఐ పార్టీ నాయకులు

కట్టెబోయిన శ్రీనివాస్ జంపాల వెంకన్న అంబేద్కర్ విగ్రహ వ్యవస్థాపక కమిటీ అధ్యక్షులు నేతగాని నాగేశ్వరరావు లక్ష్మణ్ నాయక్ అంబేద్కర్ కమిటీ సభ్యులు గులగట్టు బాబు కాగితపు ఎల్లయ్య జిల్లా హ్యూమన్ రైట్స్ సెక్రటరీ రాజశేఖర్ మీగడ శ్రీనివాస్ భూక్య నాగేశ్వరరావు ఖలీల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండిలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

చొప్పదండి, డిసెంబర్ 6 (యదార్థవాది) : చొప్పదండి లోని డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అతిథులు మాట్లాడుతూ మేధావి, విద్యావేత్త, న్యాయాకోవిదుడు అంబేద్కర్ సేవలు కేవలం భారత దేశానికే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా వెలుగొందినాయి అన్నారు. స్వతంత్ర భారతావని సామజిక స్వరూపాన్ని అవగతం చేసుకుని భావి భారతం ఎలా ఉండాలో అని రాజ్యాంగ రచన ద్వారా ముందే నిర్దేశించిన దార్శనికుడు అని అన్నారు. ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్,జడ్పీటీసీ సౌజన్య-వినయ్ కుమార్, సింగల్ విండో చైర్మన్ మల్లారెడ్డి, మార్కెట్ చైర్మన్ చుక్కారెడ్డి, వైస్ ఎంపీపీ విజయలక్ష్మి-చందు, మార్కెట్ వైస్ చైర్మన్ రాజశేఖర్, కౌన్సిలర్లు శ్రీనివాస్, మహేష్, స్వతంత్ర భారతి-నరేష్, జమున-కృష్ణ, మానస-గంగయ్య, తహశీల్దార్ రజిత ,ఎంపీడీఓ స్వరూప రెడ్డి, ఎస్ఐ ఉపేంద్ర చారి, ఆర్ఐ అరుణ్, ఎంపీటీసీ బత్తుల లక్ష్మి నారాయణ ,మాజీ జడ్పీటీసీ సాంబయ్య, మాజీ ఎంపీటీసీ రత్నం,తెరాస మండలాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు లోక రాజేశ్వర్ రెడ్డి, మాల మహానాడు మండల అధ్యక్షుడు చంద్రయ్య, కదారి రాజలింగం, శంకర్, టీఆర్ఎస్వి నరేశ్ రావణ్, బందారపు అజయ్

ప్రశాంత్, శ్రీధర్, భీంరాజ్, అరవింద్, విద్యాసాగర్, మహేశ్, కుమార్, అనిల్ హరీష్, శ్రీనివాస్, విక్రమ్ శ్రీకాంత్, అజయ్, రోహిత్, రిషి, అన్ని గ్రామాల అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

అబ్దుల్లాపూర్ మెట్, డిసెంబర్ 6 (యదార్థవాది) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మంగళవారం పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని కుంట్లూరులో అంబేద్కర్ విగ్రహానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ టీఆరెస్ పార్టీ అధ్యక్షులు సిద్ధంకి కృష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు ఈదమల బలరాం,కౌన్సిలర్ హరిశంకర్, టీఆరెఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 9న రక్తదాన శిబిరం

సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి

కాప్రా, డిసెంబర్ 6 (యదార్థవాది) : కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఈనెలన బోయిన్ పల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్‌లో నిర్వహించ తలపెట్టిన రక్తదాన శిబిరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టిపిసిసి కార్యదర్శి, కాంగ్రెస్ ఉప్పల్ బి-బ్లాక్ అధ్యక్షులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి సూచించారు. మంగళవారం కుషాయిగూడలోని కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన యువజన కాంగ్రెస్, ఎన్.ఎస్.యుఐ కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఏఐసిసి అధ్యక్షుడు, ఎంపి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు బోయిన్ పల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్ లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా యువజన కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున హాజరై రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

అంబేద్కర్ కు ఘన నివాళులు

ఎం.పీ మద్దిల గురుమూర్తి

తిరుపతి, డిసెంబర్ 06 (యదార్థవాది) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా శ్రీ వేంకటేశ్వరా యూనివర్సిటీ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్ సమాజంలో అసమానతలు రూపుమాపడానికి, పౌరులందరికీ సమాన హక్కులు, సామాజిక న్యాయం వర్తించేలా గొప్ప రాజ్యాంగాన్ని రచించి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చివరి శ్వాసవరకు పోరాడిన మహనీయుడని ఆయన సేవలు స్మరించుకొన్నారు. అనంతరం స్విమ్స్ హాస్పిటల్లో జరిగిన మరొక కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

ఘనంగా కార్తీక దీపోత్సవం

ఆలయ చైర్మన్ మహాసముద్రం పట్టాభిరెడ్డి



తిరుపతి, డిసెంబర్ 06 (యదార్థవాది) తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం ఊట్లవారిపల్లి సమీపాన ఆనందగిరిలో వెలసిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం కార్తీక దీపోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ మహాసముద్రం పట్టాభిరెడ్డి, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాట్లాడుతూ వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసి స్వామివారి దర్శనం ఏర్పాట్లు కల్పించామని తెలిపారు.అభిషేకాలు నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశామని తెలిపారు. సాయంత్రం కార్తీకదీపం వెలిగించి,పూజా కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ మునిశేఖర్ రెడ్డి,కమిటీ సభ్యులు,జూనియర్ అసిస్టెంట్ ప్రకాష్,అర్చకులు కృష్ణమూర్తి శర్మ,సిబ్బంది మణి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్ మున్సిపల్ అభివృద్ధికి 50 కోట్లు మంజూరు

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎంపీ ఎమ్మెల్యే

రాజేంద్రనగర్, డిసెంబర్ 06 (యదార్థవాది) : శంషాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి కేసీఆర్ 50 కోట్ల రూపాయలను మంజూరు చేసిన సందర్భంగా ఆయన చిత్రపటానికి మంగళవారం మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ లతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ గ్రామాల అభివృద్ధి టిఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. అన్ని రంగాల్లో శంషాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ మండల్ పార్టీ అధ్యక్షులు చంద్రరెడ్డి గణేష్ గుప్తా నీరటిరాజు మదిరాజ్ సర్పంచ్ దండు ఇస్తారి కౌన్సిలర్లు కో-ఆప్షన్ సభ్యులు పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

బీసీల గర్జనకు వైసీపీకి అర్హత లేదు

రామచంద్ర యాదవ్ పై దాడి అమానుషం

తిరుపతి, డిసెంబర్ 06 (యదార్థవాది) : బీసీలపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలను రాష్ట్ర అధికార పార్టీ నాయకుల అండదండలతో చేస్తూ చోద్యం చూస్తున్న నాయకులకు బీసీల గర్జనకు వైసిపికి అర్హత లేదని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్ అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ రామచంద్ర యాదవ్ ఇంటి పైన జరిగిన దాడులకు పాల్పడిన వారి పై అధికారులు చర్యలు తీసుకోకపోగా అధికారం పార్టీ నాయకులు పట్టించుకోకపడం పై విచారం వ్యక్తం చేశారు. స్థానిక శాసనసభ్యులు మంత్రి నియోజకవర్గంలో ఇలా జరగడం దానిని పట్టించుకోకుండా పోవడం అంటే పెద్దిరెడ్డి కనుసన్నలలలో జరిగిందా అని అనుమానించేలా వ్యవహరిస్తున్నారని అన్నారు. దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. రామచంద్ర యాదవ్ మా పార్టీకి సంబంధించిన వ్యక్తి కాదు కానీ సమాజంలో అధికార పార్టీ చేస్తున్న దౌర్జన్యాలను ఆపేందుకు అవసరమైతే ఆందోళనలు చేస్తామని పార్టీలకు అతీతంగా పోరాడు తామని అన్నారు.

అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం

పహాడీ షరీఫ్, డిసెంబర్ 6 (యదార్థవాది) : అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్దామని ఎమ్మార్పీఎస్ నాయకులు యంజాల శివకుమార్, నరసింహ, రామారావు శ్రీధర్,సత్యం, జ్ఞానేశ్వర్,బీఎస్పీ నాయకులు వినోద్ కుమార్,బాలు,సిద్దార్థ బుద్ధ విహార సభ్యులు రమేష్, యాదగిరి అనిల్ అన్నారు. మంగళవారం జల్పల్లి గ్రామంలో అందరివాడు, ప్రపంచ మేధావి,పూజ్యులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప మేధావి అని,భారత రాజ్యాంగ నిర్మాణానికి అధ్యుడని అన్నారు.అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకి కుల,మత,స్త్రీ, పురుష వివక్షత లేకుండా ప్రతి ఒక్కరికి సమానాత్వాన్ని ప్రసాదించిన మహోన్నత వ్యక్తిఅని తెలిపారు. అటువంటి మహానీయుడు అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం మన అందరి పైన ఉందన్నారు.

కృష్ణుని లీలలు అంతు పట్టనివి

పహాడి షరీఫ్, డిసెంబర్ 6 (యదార్థవాది) : శ్రీకృష్ణ లీలలు అంతు చిక్కనివని 17వ వార్డు కౌన్సిలర్ శ్రీధర్ గౌడ్ అన్నారు. జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని బృందా వన కాలనీ శ్రీకృష్ణుడి ఆలయంలో బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరిని, తమ కుటుంబ సభ్యులతో సహా అందరిని సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండే విధంగా భగవంతుడు దీవించాలని కోరుకున్నారు.

ఇల్లందులో అంబేద్కర్ వర్ధంతి

ఇల్లందు, డిసెంబర్ 6 (యదార్థవాది) : ఇల్లందు పట్టణంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక కొత్త బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవునూరు గణేష్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు మనందరం కూడా కృషి చేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ ఐక్యతను సమైక్యతను సమబావాలుగా చూపించిన గొప్ప మహనీయుడని వారిని కొనియాడారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జానకిరామ్, పట్టణ అధ్యక్షులు సింగు రమేష్, రాంబాబు, శీను, తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల..

అభ్యున్నతికి అంబేద్కర్ కృషి

మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్ రావు

మల్కాజిగిరి, డిసెంబర్ 6 (యదార్థవాది) : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని మాజీ ఎమ్మెల్సీ ఎన్. రాంచందర్ రావు అన్నారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 66 వ వర్ధంతి సందర్భంగా ఆనంద్ బాగ్ చౌరస్తాలో ని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..కుల వివక్షతకు తావివ్వకుండా సమస్త మానవులు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో కలిసిమెలసి జీవించాలనే, వసుధైక కుటుంబ దృక్పథాన్ని తన రాజ్యాంగం ద్వారా పౌర సమాజానికి అందించిన మహనీయుడు డా. బి.ఆర్. అంబేద్కర్ అన్నారు.జీవిత పర్యంతం సామాజిక అసమానతల నిర్మూలనకు పోరాడుతూనే,అన్ని వర్గాల వారికి సమన్యాయం జరగాలనే దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించిన డా.బి.ఆర్.అంబేద్కర్, భారతదేశ అస్తిత్వపు ప్రతీకగా అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ కన్వీనర్ ఆర్కే శ్రీనివాస్, మల్కాజ్గిరి అసెంబ్లీ కన్వీనర్ సదానంద గౌడ్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వా సంశెట్టి శ్రీనివాస్,వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, సీనియర్ నాయకులు వీ కే మహేష్, శ్రీనివాస్ ముదిరాజ్, శివకుమార్, మహిళా మోర్చా సీనియర్ లీడర్ యమునా పాఠక్, ఉమామహేశ్వరి, గణ, ఆనంద్ గౌడ్, సోమ శ్రీనివాస్ డివిజన్ ప్రెసిడెంట్, ఎస్ లక్ష్మణ్, సీనియర్ లీడర్ బండారు రవి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి సమన్వయ కమిటీ సమావేశం

ఇదేమి కర్మ-మన రాష్ట్రానికి ?

తిరుపతి, డిసెంబర్ 06 (యదార్థవాది) : ఉమ్మడి నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం టిడిపి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే అంశంపై నెల్లూరు జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు అజీద్, కోవూరు నియోజకవర్గ ఇంచార్జీ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, నెల్లూరు, కోవూరు, నియోజకవర్గ పరిశీలకులు సూరా సుధాకర్ రెడ్డి లు సమావేశంలో పార్టీ శ్రేణులతో చర్చించారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలనుసారం నిర్వహించిన సమావేశంలో సూరా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నెల్లూరు జిల్లాలో పర్యటన గురించి ఓటర్ల జాబితా, జిల్లాలోని పలు సమస్యల గురించి పార్టీ శ్రేణులతో చర్చించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులతో రాష్ట్ర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని,అధికార పార్టీ ఆగడాలు, అక్రమ అరెస్టులు, దౌర్జన్యాలు, వైసిపి అధికార దుర్వినియోగంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రజల వైపు నుంచి టిడిపి పార్టీ నాయకులు తమ పోరాటాలను సాగిస్తూ అధికార పార్టీకి బుద్ధి చెప్పేలా రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బీద.రవిచంద్ర, నెల్లూరు కోఆర్డినేటర్ డి.సీ జనార్దన్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు అజిత్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గ పరిశీలకులు సూరా సుధాకర్ రెడ్డి, చింతమాకుల జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

డాక్టర్ ప్రవీణ్ గౌడ్



తాండూరు, డిసెంబర్ 6 (యదార్థవాది) తాండూరు నియోజకవర్గంలోని ప్రజలు అనారోగ్యానికి గురైతే నగరానికి వెళ్లకుండా వారికి తక్కువ రూపాయలకే మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా మూడు సంవత్సరాల క్రితం తాండూరు పట్టణ కేంద్రంలో నూతన విశాలమైన ఆసుపత్రి భవనాన్ని నిర్మించి, విజయ ఆసుపత్రి అని నామకరణం చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని డాక్టర్ ప్రవీణ్ గౌడ్ ఫిజీషియన్ వెల్లడించారు. ఆసుపత్రిని స్థాపించిన తక్కువ సమయంలోనే వైద్య సేవలు అందించడంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడం జరిగిందని తెలిపారు. ఆసుపత్రి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాలేయ వ్యాధి లక్షణాలు ఉన్నవారికి ఫైబ్రో స్కాన్ ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ శిబిరంలో 50 మంది పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారని వివరించారు. ఉచిత వైద్య శిబిరం విజయవంతమైందని ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. తాండూరు నియోజకవర్గం గ్రామీణ ప్రాంత ప్రజలతో కూడుకున్నది. కనుక నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలు నగరానికి వెళ్లి రవాణాచార్జులతో ఆర్థికంగా నష్టపోకుండా తక్కువ రూపాయలకే వైద్య సేవలు అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఆరోగ్య నియమావళిని పాటించి ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

టిఎస్ఎల్ఆర్టి పిసిలు ఎస్ఐల శారీరక ధారుఢ్య పరీక్ష

పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత

సిద్దిపేట, డిసెంబర్ 06 (యదార్థవాది) టిఎస్ఎల్ఆర్టి పిసిలు ఎస్ ఐ ల శారీరక ధారుఢ్యపరిక్ష పూర్తి పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని, ఐయోమెట్రిక్, సీసీ కెమెరాల నిఘా నీడలో ఫిజికల్ టెస్ట్ నిర్వహిస్తామని పోలీసు కమిషనర్ ఎన్.శ్వేత తెలిపారు. పార్కింగ్ ప్రదేశాలు రిసెప్షన్ ఈవెంట్ నిర్వహించే పోలీస్ పెరేడ్ గ్రౌండ్ 1600, 800 ట్రాక్ లాంగ్ జంప్, షాట్ పుట్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ తదితర అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ నియమాకాలకు సంబంధించి తేది: 22-12-2022 నుండి తేది: 03-01-2023 వరకు 10 రోజుల పాటు జరిగే దేహదారుఢ్య పరీక్షలు సిద్దిపేట పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో నిర్వహిస్తామన్నారు. 9,983 మందికి శరీరక దారుఢ్య పరీక్షలు నిర్వహించేందుకు పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఏర్పాట్లు చేస్తామన్నారు. ఎక్కడ ఎలాంటి అక్రమాలు, విమర్శలకు తావులేకుండా శారీరక దారుఢ్య పరీక్షలు జరిగే గ్రౌండ్ మొత్తం సి.సి కెమెరాల ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అభ్యర్థుల ఎత్తు కొలిచేందుకు డిజిటల్ మీటర్లు ఉపయోగిస్తున్నామని, పురుష అభ్యర్థులకు 1600 మీటర్ల పరుగు, మహిళలకు 800 మీటర్ల పరుగు ఆర్.ఎఫ్.ఐ.డీ ప్యాడ్లను ఉపయోగించనున్నట్లు వెల్లడించారు. ప్రతి అభ్యర్థికి రిస్టుబ్యాండ్ అమర్చడం జరుగుతుంది. కావున అట్టి అభ్యర్థి గ్రౌండ్ సి.సి కెమెరాల నిఘాలో ఉండడం జరుగుతుంది. అభ్యర్థి రిస్టు బ్యాండ్ను చేతి నుండి తీసివేయడంగాని లేదా డ్యామేజ్ చేయడం చేయడకూడదని, అలా చేసినట్లయితే వారు అనర్హులుగా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఆర్.ఎఫ్.ఐ డి ప్యాడ్ని అభ్యర్థికి తగిలించడం వల్ల ఎంత సమయంలో గమ్యం చేరారన్నది ఎలక్ట్రానిక్ పరికరాల ద్వారా ఆటోమోటిక్ గా రికార్డు నమోదు అవుతుందని అన్నారు. షాట్ పుట్, లాంగ్ జంప్ కోసం డిజిటల్ థియోడలైట్స్లు ఉపయోగిస్తున్నారు. తద్వారా ఎప్పటికప్పుడు అన్లైన్లో తెలంగాణ రాష్ట్ర పోలీస్ నియామక మండలి బోర్డ్ సర్వర్లో అప్లోడ్ అవుతుందని తెలియజేశారు. ఎంపిక ప్రక్రియలో పాల్గొనే అధికారులకు సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అధికారులందరి సమక్షంలో త్వరలో ట్రయల్ రన్ నిర్వహించడం జరుగుతుందని, ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన 9,983 మంది అభ్యర్థులు దేహదారుఢ్య పరీక్షలకు ఎంపికయ్యారన్నారు. ఇందులో 8013 మంది పురుషులు,1970 మంది మహిళ అభ్యర్థులు ఉన్నారు. ఈవెంట్స్ లో పాల్గొనే అధికారులు సిబ్బంది సమన్వయంతో పూర్తి పారదర్శకంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ మహేందర్, ఏఆర్ అడిషనల్ డీసీపీలు సుభాష్ చంద్రబోస్, రామచంద్రరావు, సిసిఆర్బి ఏసిపి చంద్రశేఖర్, ఎస్బి ఇన్స్పెక్టర్ రఘుపతి రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీధర్ రెడ్డి, రామకృష్ణ, ధరణి కుమార్, రాజశేఖర్ రెడ్డి, త్రీ టౌన్ సిఐ భాను ప్రకాష్, ఏఓ యాదమ్మ సూపరింటెంట్లు ఎస్.కె జమీల్ పాషా, అబ్దుల్ ఆజాద్, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, మరియు కమిషనర్ కార్యాలయ సిబ్బంది, ఐటీ సెల్ సిబ్బంది, మరియు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

బాలాపూర్, డిసెంబర్ 6 (యదార్థవాది) : మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గుర్రంగూడలో రాజ్యాంగ నిర్మాత డా.బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహ రెడ్డి పాల్గొన్నారు. అంబేద్కర్ చిత్రపటానికి ఆమె పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆ మహానియుని సేవలను కొనియాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం చేసిన ఘనత అంబేద్కర్ కే దక్కుతుందని అన్నారు. అటువంటి రాజ్యాంగ నిర్మాణము వల్లే ఈరోజు మనం అందరం హక్కులతో కూడిన స్వాతంత్ర పొందగలిగామని అన్నారు. ఆయన స్ఫూర్తితో మనం ప్రజలకు సేవ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, దడిగ శంకర్, దళిత సంఘర్షణ సమితి మహేశ్వరం ఇంచార్జీ అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి, వెంకటేష్ గౌడ్, దశరథ, యాదగిరి, పి కుమార్, నర్సింహతదితరులు పాల్గొన్నారు.

హయత్ నగర్‌లో డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ వర్ధంతి

నివాళులర్పించిన కార్పొరేటర్ కళ్లెం

హయత్ నగర్, డిసెంబర్ 06 (యదార్థవాది) : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ వర్ధంతి సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళ్లెం మాట్లాడుతూ భారత దేశాన్ని అభివృద్ధి దిశగా ముందుకు నడిపించిన వ్యక్తుల్లో బీఆర్ అంబెడ్కర్ ముఖ్యులని అన్నారు. సమాజంలో అందరికీ సామాజిక సమానత్వం అసమానతలపై న్యాయ బద్ధంగా అనేక పోరాటాలు చేశారన్నారు. వర్ధంతి సభలో పాల్గొన్న తెలంగాణ అబేద్కర్ సంఘం నాయకులు పారంద స్వామి ఎర్ర రవి రాజ్యాంగం వర్ధిల్లాలి మహాత్ముని ఆశయాలు కొనసాగిస్తామని నినదించారు. కార్యక్రమంలో తెలంగాణ అంబేత్కర్ సంఘం నాయకులు కార్యకర్తులు డివిజన్ బీజీపీ నాయకులు బండారి భాస్కర్ ఉగాది ఎల్లప్ప భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

ఇల్లందు రూరల్, డిసెంబర్ 6 (యదార్థవాది) : ఇల్లందు పట్టణ కేంద్రంలో కొత్త బస్టాండ్ సెంటర్ లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భద్రాది కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదురి రవి మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం అనే పవిత్ర గ్రంధాన్ని దేశంలోని అన్ని కులాలకు, అణగారిన జాతుల వారికి ప్రసాదించిన గొప్ప సామాజిక పరివర్తకుడు అని అన్నారు, కుల వ్యవస్థ నిర్మూలన, హింస లేని దోపిడీ, శాంతియుత, సాంఘిక వ్యవస్థ నిర్మాణా చూపిన మార్గ దర్శకుడు, రాజ్యాంగంలో ఆర్టికల్ 17 ద్వారా అంటరానితనం రద్దు చేసి, ఆదివాసి గిరిజనులకు తొలి ఆత్మబంధువు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు దాటిన అంబేద్కర్ ఆలోచన విధానం ప్రకారం దళిత ఆదివాసి గిరిజనలు ఇంకా వెనుకబడి ఉన్నారన్నారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల శ్రీనివాస్, భద్రాద్రి మాదిగ జేఏసీ భద్రాద్రి జిల్లా మహిళా అధ్యక్షురాలు గోపి భాగ్యలక్ష్మి, ఇల్లందు పట్టణ అధ్యక్షులు గుండేటి రాజలింగు,పోషం,శివాజీ, బన్నీ, రాజు, మౌనిక, శారద, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

విఆర్ పురం, డిసెంబర్ 6 (యదార్థవాది) : భారత రత్న, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రపంచంలోనే అతి పెద్దదైన ప్రజాస్వామ్యం కల్గిన భారతావనికి రాజ్యాంగం అందించిన మేధావి డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, దళిత సంఘాలు ఘన నివాళులు అర్పించారు. వివరాలలోకి వెళితే వి.ఆర్.పురం మండల కేంద్రంలోని రేఖపల్లి అంబేద్కర్ సెంటర్ లోని డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ కాంస్య విగ్రహానికి అధికార పార్టీ చెందిన స్థానిక ఎస్సీ సెల్ నాయకులు వెంగళరావు, బీమల కాంతరావు,బిసి నాయకులు బొడ్డు సత్య నారాయణ, ఎస్టీ కమిషన్ సభ్యులు చిక్కాల బాలు, సీనియర్ పాత్రికేయులు బండి. రామ కృష్ణ పూలమాల వేసి నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ అందరివాడు అని కొందరు రాజకీయ నాయకులు స్వార్థంతో కొందరి వాడిని చేయాలని చూస్తున్నారు అని అది ఎప్పటికి సాధ్యం కాదు అటువంటి గొప్ప రాజ్యాంగం దేశానికి అందించిన మహానుభావులు డాక్టర్.బి.అంబేద్కర్ అని, భారతజాతి గర్వించదగ్గ ప్రపంచ మేధావి అన్నారు.

ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

మణుగూరు, డిసెంబర్ 6 (యదార్థవాది) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66 వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి.ఆర్.యస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మండలంలోని క్యాంపు కార్యాలయం నుంచి నడుచుకుంటూ వెళ్లి అంబేద్కర్ సెంటర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారి సేవలను స్మరించుకుంటూ, మహనీయుడికిదే మా ఘన నివాళులు అంటూ వారి ఆశయ సాధనకు కృషి చేయాలని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండలం బి.ఆర్.యస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yaadharthavaadhi@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.